# విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 18 ఆగస్టు 2024 8 పేజీలు


# సాగునీటి సంఘాల ఎన్నికలకు సమాయత్తం

- జిల్లా నుంచి వివరాలు సేకరించిన ప్రభుత్వం
- త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశం
- ఐదేళ్లుగా పాలకవర్గాలు లేక రైతాంగానికి అవస్థలు
- శిస్తు వసూలు లేదు... కాలువలు పూడిక తీయలేదు

**విశాలాంధ్ర బ్యూరో -ఏలూరు:** సాగునీటి యాజమాన్యంలో నీటి సంఘాలది కీలకపాత్ర. ఆయా గ్రామాలు, కాలువల పరిధిలో నీటి వృథా జరగకుండా ప్రతి ఎకరాకు నీటిని అందించేలా ఈ సంఘాలు కృషి చేస్తుంటాయి. అటువంటి సంఘాలకు వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలు నిర్వహించకపోగా కనీసం నామినే టెడ్ కమిటీలను కూడా వేయలేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని సాగునీటి సంఘాల వివరాలను ఇరిగేషన్ అధికారులు రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపారు. ప్రభుత్వం సూచించిన ప్రొఫార్మా ప్రకారం మూడు రోజుల క్రితం వివరాలన్నీ రాష్ట్ర జలవనరుల శాఖకు చేరాయి. డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఇన్చార్జిలుగా ఉండగా, చిన్న తరహా సాగునీటి సంఘాలకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి అధికారులు ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్నారు.

**పాలక వర్గాలు లేక రైతాంగం అవస్థలు**

గడచిన ఐదేళ్లుగా తాగునీటి సంఘాల పాలక వర్గాలు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడు తోంది. అధికారులే ఇన్‌చార్జిలు కావడంతో క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు. కనీసం పలానా కాలువలో పూడిక తీయాలని బాధ్యత తీసుకున్న వారు కూడా లేరు. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా సాగునీటి సంఘాలకు పాలకవర్గాలను నియమించి రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చూడాలని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. ఎన్నికల నిర్వహణకు ఏదైనా ఆటంకాలు ఉన్నాయా? ఒకవేళ అటువంటి పరిస్థితి ఉంటే నామినేటెడ్ కమిట ీలను ఏర్పాటు చేయాలా? అన్న అంశాలపై ప్రభుత్వం ఉన్నతాధికారులతో సమీక్షిస్తోంది.

**కమిటీలు లేకుండా కాలయాపన**

సాగునీటి సంఘాలకు చాలా

▶మిగతా 2లో..

# వికసిత్ భారత్ లక్ష్యాలు అందుకోవాలి

**కలెక్టర్ మహేష్ కుమార్**

**విశాలాంధ్ర - అమలాపురం :** వికసిత్ భారత్ లక్ష్యాలకు అను గుణంగా వికసిత్ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిం చడానికి రాబోవు ఐదు సంవత్స రాలకు జిల్లా కార్యాచరణ ప్రణాళి కను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం అమలాపురం కలెక్టరేట్లో శాఖల వారీగా రాబోవు 5 సంవత్స రాలకు జిల్లా యాక్షన్ ప్లాన్‌ను రూపొందించే అంశంపై కార్యశాల నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2047లోగా 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారతదేశ అవతరించాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఈ ప్రయాణంలో రాష్ట్రాన్ని కీలక భాగస్వామిగా మార్చేందుకు వికసిత్ ఏపి విజన్ డాక్యుమెంట్ 2047ను రూపొందించనున్నారని దానికి అనుగుణంగా రాబోవు ఐదు సంవత్సరాలకు జిల్లా కార్యాచరణ ప్రణాళిక

▶మిగతా 2లో..

# జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేకచట్టం తీసుకురావాలి

**విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం:** జర్నలిస్టుల భద్రత కోసం ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఐ.జే.యు. జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తామని ఆయన వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 67 వ వార్షికోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన సమావేశానికి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తమ్మిసెట్టి రంగ సురేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే రూపొందించిన పదిహేను అంశాల డిమాండ్ల పత్రాన్ని ఇప్పటికే సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి, శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా కు అందచేసామని, లోకేష్ సహా పలువురు మంత్రులకు అందచేసామని తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రతినిధి బృందం త్వరలో ముఖ్య మంత్రిని కలిసి సమస్యలపై వివరంగా చర్చిస్తుందని అన్నారు. అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, సంక్షేమ నిధి, ఇళ్లస్థలాలు, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం వంటి అంశాలపై యూనియన్ దృష్టి సారిస్తున్నదని సోమసుందర్ అన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ గత 67 సంవత్సరాలుగా సాగించిన పోరాటాల ఫలితంగానే రాష్ట్రంలో జర్నలిస్టులకు పలు సదుపాయాలు లభించాయని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు మరింత ఐక్యంగా పోరాడాలని

▶మిగతా 2లో..

# మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కాకినాడ జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు**

**విశాలాంధ్ర - సామర్లకోట :** సచివాలయాలకు కార్మికుల అక్రమ బదలాయింపును వైసీపీ ప్రభుత్వం చేసిందని కూటమి ప్రభుత్వం రద్దుచేసి గతంలో వలే డివిజన్ కార్యాలయాల ఎదుట మస్తర్వేయాలని, మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉమ్మడి జిల్లా ఏఐటీయుసి ఉపాధ్యక్షులు, కాకినాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం హాల్‌లో మున్సిపల్ రెగ్యులర్ వర్కర్స్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సర్వ సభ్య సమావేశం కశింకోట కిషోర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు నూతన వేతనాల సిఫారసు కమిటీ మేరకు జీతాలు పెంపుదల చేయాలని, చాలీచాలని వేతనాలతో కొట్టుమిట్టాడుతున్న ఈ కార్మికులకు సంక్షేమ

▶మిగతా 2లో..

# వైద్య విద్యార్థినిపై అత్యాచారం దుర్మార్గం

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని

**విశాలాంధ్ర-ఏలూరు:** కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి మన్నవ యామిని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థిని హత్యాచారానికి కారకులైన దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఏపీ జూనియర్ డాక్టర్ల సంఘం, ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ వైద్యులు శనివారం నగరంలో ర్యాలీ నిర్వ హించారు. వీరికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఇతర ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా మన్నవ యామిని మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న వైద్యు రాలిపై అత్యాచారం చేసి హత్యచేయడం సభ్య సమాజం తలదించుకునేలా చేసింద న్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే నని అన్నారు. ఇలాంటి దుర్ఘటనలు సంభ విస్తే వైద్యులు విధులు ఎలా నిర్వహిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోలీసులకు ముందస్తు నిఘా విభాగం ఉంటుందని, ఇలాంటి ఘటనలు

▶మిగతా 2లో..

# ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- ఆగస్టు 19 నుండి 31 లోగా బదిలీ ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశం
- ఉద్యోగుల అభ్యర్థనపై జీరో సర్వీస్ బదిలీలకు అనుమతి :
- సెప్టెంబర్ ఒకటి నుండి బదిలీలపై నిషేధం అమలు

**విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు :** ఎట్టకేలకు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉద్యోగుల సాధారణ బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు శనివారం ఏపీ ఉద్యోగుల సాధారణ బదిలీల షెడ్యూల్‌ను జీఓఎంఎస్ నంబర్ 75తో మార్గదర్శకాల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జీఓ ప్రకారం పాత 13 జిల్లాలను ప్రాతిపదికగా తీసుకొని బదిలీలు జరపాలని ప్రభు త్వం ఉత్తర్వులలో పేర్కొంది. ఈ విధంగా చూస్తే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పని చేస్తున్న సుమారు 45 వేల మంది ఉద్యోగులు కోరుకునే ప్రాంతాలకు అర్హులుగా చెప్పవచ్చు. వీరిలో అధికంగా 15 వేల మంది ఉద్యోగులు ఉపాధ్యాయులే ఉండడం

▶మిగతా 2లో..

## వైద్యురాలిపై హత్యాచార ఘటన అమానుషం

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు:** పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేసారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం అని, దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందన్నారు.

## మిషన్ వాత్సల్యతో 502 మందికి ప్రయోజనం

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** మిషన్ వాత్సల్య పథకం ద్వారా 502 మందికి ప్రయోజనం చేకూరుతుందని జిల్లా బాలల సంరక్షణ అధికారిణి సూర్య చక్రవేణి తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ పిఓ

యు స్వర్ణకుమారి ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్య చక్రవేణి మాట్లాడుతూ నగదు పొందిన విద్యార్థులకు వారి విద్య, వైద్యానికి మాత్రమే సొమ్ములను సంరక్షకులు వినియోగించాలని తెలిపారు. కరోనా సమయం నుండి తల్లిదండ్రులను కోల్పోయిన లేదా ఇద్దరిలో ఏఒక్కరిని కోల్పోయిన పిల్లల ఆర్థికవసరాల నిమిత్తం స్కాలర్షిప్‌గా మిషన్ వాత్సల్య పథకం వర్తింప చేసినట్టు తెలిపారు. బాల బాలికలు అత్యవసర సమయాలలో 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కే చెల్లన్న దొర, ఐసిడిఎస్ శాఖ అధికారులు రాజేష్, అంబటి. సరస్వతి, ఎ.నయోమిరాణి, వెంకాయమ్మ, శ్రీదేవి, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా : తప్పిన ప్రమాదం

**విశాలాంధ్ర- ఉంగుటూరు :** ఉంగుటూరు మండలం నాచుగుంట జాతీయ రహదారి వద్ద శనివారం ఓ లారీ బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడేపల్లిగూడెం నుంచి చెన్నై వైపు ఐరన్ పైపుల లోడుతో వెళ్తున్న లారీ

మరో లారీని ఓవర్ టేక్ చేస్తున్న సమయంలో అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు.

## అత్యాచారం దుర్మార్గం (1వ పేజీ తరువాయి)

తలెత్తినప్పుడు సకాలంలో ఎందుకు స్పందించలేదన్నారు. ప్రభుత్వం, పోలీసులు నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జరిగిన సంఘటనపై సాక్షాలను తారుమారు చేసే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని, ఈ విధంగా జరిగితే సమాజంలో చీడపురుగులను పెంచి పోషించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు, వైద్యవిద్యార్థులు చేసే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా సమితి అధ్యక్షురాలు వరకా శ్యామల, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు, నగరానికి చెందిన వైద్యులు, సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్స్, పలు ప్రజా సంఘాలు, మేధావులు పాల్గొన్నారు.

## అందుకోవాలి (1వ పేజీ తరువాయి)

రూపొందించాలన్నారు. జిల్లా అధికారులందరికీ ఆగస్టు 21 నుంచి 31 వరకు రాష్ట్రస్థాయిలో సంబంధిత హెచ్ఓడీలు సమావేశాల నిర్వహించి తమ శాఖల ప్రణాళికను రూపొందించుటకు దిశానిర్దేశం చేస్తారన్నారు. మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని జిల్లా స్థాయిలో అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, సిపిఓ వెంకటేశ్వర్లు, పిడి డీఆర్డీఏ డాక్టర్ శివశంకర ప్రసాద్, డ్వామా పీడీ మధుసూదన్, జెడి అగ్రికల్చర్ బోసు బాబు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ సిగ్నల్

(1వ పేజీ తరువాయి)

గమనార్హం. జిల్లాలో ఈ ఏడాది జులై 31వ తేదీ నాటికి గరిష్టంగా ఒకే చోట (గ్రామం, పట్టణం, నగరం) ఐదు సంవత్సరాలు పనిచేస్తున్న ఉద్యోగులకు తప్పనిసరి బదిలీలు చేయాలని నిర్ణయించారు. మిగిలిన ఉద్యోగులందరినీ రిక్వెస్ట్ పై జీరో సర్వీస్‌కి అర్హులుగా పేర్కొంది. ఈ విధంగా

చూస్తే ఉద్యోగులు తాము కోరుకున్నచోటకు సర్వీస్‌తో పని లేకుండా బదిలీలు చేసుకోవడానికి అర్హత కల్పించినట్లయ్యింది. ఉద్యోగ సంఘాల నేతలకు ఎప్పటిగానే మినహాయింపు ఇచ్చింది. ఇందులో భాగంగానే ఉద్యోగ సంఘాల నేతలకు ఒకే స్థానంలో 9 ఏళ్ళు వరకు మినహాయింపు కల్పించింది. ఈ పదవిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను సైతం బదిలీ ప్రక్రియ నిర్వహించేందుకు అవకాశం కల్పించింది. 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు జీవోలో ప్రకటించగా తిరిగి సెప్టెంబర్ 1వ తేదీ నుండి బదిలీలపై నిషేధం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. వాస్తవానికి ఈ నెల 16వ తేదీ నుండి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముందుగానే జిల్లా కలెక్టర్లకు సమాచారం అందించింది. అయితే కిందిస్థాయి క్యాడర్ బదిలీల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ప్రభుత్వం గ్రామ సభలను సెప్టెంబర్ నెలకు వాయిదా వేసింది.

## పర్మినెంట్ చేయాలి

(1వ పేజీ తరువాయి)

పథకాలు వర్తింపజేయాలని కోరారు. 2011 జనగణన మేరకే నేటికీ కార్మికులు పనిచేస్తున్నారని పట్టణాలు నగరాలు విస్తరించి జనాభా పెరిగి వ్యర్థాలు అధికమయ్యాయని, పని భారం కార్మికులపై తీవ్రంగా ఉందని, ముఖ్యంగా సామర్లకోట విస్తరించందని కనుక కార్మికుల సంఖ్యను పెంచాలని పరికరాలను పెంచాలని వారు కోరారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను అమలు చేయాలని, మార్చి 16 నుంచి నిలిచిపోయిన కార్మికుల నమోదు ప్రక్రియను పునరుద్ధరించాలని, జీపిఎఫ్ ఖాతాలు తెరవాలని మధు కోరారు.

సెప్టెంబర్ 1, 2, 3న విశాఖలో జరుగుతున్న ఏఐటీయూసి జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని మధు కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు పెదిరెడ్ల సత్యనారాయణ, లక్ష్మి, దళయ్య, పెద్ద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చట్టం తీసుకురావాలి

(1వ పేజీ తరువాయి)

అన్నారు. యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యడ్లపల్లి మురళీ కృష్ణ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన తమ్మిసెట్టి రంగ సురేష్ మాట్లాడుతూ 67 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏ.పి.యు.డబ్ల్యు.జే. జర్నలిస్టుల కోసం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. రాష్ట్ర ,జాతీయ స్థాయి సమస్యల పరిష్కారం కోసం పై స్థాయిలో పోరాడుతూనే, స్థానిక స్థాయిలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్‌లు ఏర్పాటు చేసి కృషి చేస్తూ వచ్చిందని అన్నారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. వి. లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి కె. మోషే బాబు, గారపాటి ప్రసాద్ , వానపల్లి పుండరీ కాక్షుడు, బాసంశెట్టి బాల బాలాజీ, తదితరులు మాట్లాడారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి గొలిమె బుజ్జిబాబు స్వాగతం పలికారు. ఇటీవల కన్నుమూసిన ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు, రాష్ట్ర జర్నలిస్టు సంఘం పూర్వాధ్యక్షుడు, సీనియర్ సంపాదకుడు గారపాటి ఉపేంద్రబాబు, సీనియర్ పాత్రికేయుడు కూన పాపారావు మృతికి సంతాపం తెలుపుతూ సమావేశం రెండు నిముషాలు మౌనం పాటించింది. అస్వస్థతకు గురై ఇటీవల చికిత్స పొంది కోలుకున్న పాత్రికేయులు వూసా దుర్గారావు, కొప్పిసెట్టి దుర్గాప్రసాద్, గొలిమే బుజ్జిబాబు, మేకా ఆదినారాయణ, గారపాటి ప్రసాద్ కు ప్రెస్ క్లబ్ తరపున ఆర్థిక సహకారాన్ని అందించి సత్కారం చేశారు. న్యాయశాస్త్ర పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిసెట్టి రంగ సురేష్, జర్నలిజం డిప్లొమా కోర్సులో ఉత్తీర్ణత సాధించిన కొత్తపల్లి గోపిచంద్, మేకా ఆదినారాయణ ను ఐజేయు జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్ అభినందన సత్కారం చేశారు.

## సమాయత్తం

(1వ పేజీ తరువాయి)

కాలం నుంచి ఎన్నికలు జరగలేదు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వంలో కూడా ఎన్నికలకు ఇబ్బందులు ఉండడంతో అప్పటి ప్రభుత్వం రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంఘానికి నామినేటెడ్ కమిటీని నియమించింది వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నీటి సంఘాలను గాలికొదిలేసింది. టిడిపి ప్రభుత్వం నియమించిన కమిటీలను రద్దుచేసి ఆ బాధ్యతలను ఇరిగేషన్ ఇంజనీర్లకు అప్పగించింది. కమిటీలను రద్దు చేసినంత వేగంగా కొత్త కమిటీలను నియమించడంలో వైసీపీ ప్రభుత్వం చొరవ చూపలేదు. ఐదేళ్లపాటు అటు ఎన్నికలు జరపక, ఇటు నామినేటెడ్ కమిటీలను నియమించకుండా సాగును నిర్లక్ష్యం చేసింది. దీంతో రైతులు ఏ కాలువలో, ఏ తూములో సమస్య వచ్చినా డివిజన్ కేంద్రానికి వచ్చి అధికారులకు చెప్పుకోవాల్సి వచ్చింది.అదే సమయంలో కాలువలపై కీలకంగా వ్యవహరించే లస్కర్లను కూడా తొలగించడంతో రైతాంగం పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది.

**ఐదేళ్లు వైసీపీ నేతల చేతుల్లోనే**

నీటి సంఘం పరిధిలోని ఏ కాలువలో పనులు చేయాల్సి ఉన్నా ఆ సంఘం పాలకవర్గమే చూసుకునేది.ఈ సంఘాలకు ఆర్థిక లావాదేవీలు చేసే అధికారం కూడా ఉంది. ఈ సంఘంలోని సభ్యులంతా స్థానికులు కావడంతో వారు బాధ్యతగా వ్యవహరించేవారు. రైతులకు ఏ సమస్య వచ్చినా వెంటనే వీరి దృష్టికి తెచ్చేవారు. గత ఐదేళ్లుగా ఈ సంఘాలు లేకపోవడంతో పనులను టెండర్ల ద్వారా దక్కించుకున్న వైసీపీ నేతలు పనులు చేయకుండానే బిల్లులు తినేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం ఈ ఆరోపణలపై ఎటువంటి చర్యలు చేపడుతుందో వేచి చూడాలి.

## మహిళలకు రక్షణ కావాలి

**విశాలాంధ్ర-లింగపాలెం:** మహిళలకు, వైద్యవృత్తిలో ఉన్న మహిళా డాక్టర్లకు రక్షణ కావాలని ధర్మాజీగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ప్రీతి కోరారు.

కలకత్తాలో డాక్టరు కోర్సు చదువుతున్న విద్యార్థిని అత్యాచారం చేసి హత్య చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్య వృత్తిలో ఉన్న మహిళలకు రక్షణ కరువవుతుందని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలో ప్రతి మహిళకు రక్షణ కావాలని వారిపై అత్యాచార ఘటనలు జరగకుండా కఠినమైన చట్టాలను అమలు చేయాలని కోరారు. వైద్యులతో పాటు, వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి మహిళల రక్షణ కోరుతూ గ్రామంలో శాంతిర్యాలీ నిర్వహించారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**విశాలాంధ్ర-లింగపాలెం:** సుందర్ రాజుపేటలో జరిగిన వాలీబాల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతంలో దేవరపల్లి తంబి

తన భార్య విజ్ఞేశ్వరిపై ఉన్న ప్రేమానురాగాలతో స్మారక పోటీలను నిర్వహించటంపై అభినందనలు తెలిపారు. సుందరరాజుపేటలో జన్మించిన ఆడపిల్లలకు తంబి రూ.5,116ను స్వచ్ఛందంగా అందించటం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ బాల, టిడిపి, బిజెపి నాయకులు గరిమెళ్ళ చలపతి, రాయకుల చక్రధరరావు, జాస్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. పోటీల నిర్వాహకులు దేవరపల్లి తంబి సేవలను కొనియాడారు.

## 'మానవత' శాంతి ర్యాలీ

**విశాలాంధ్ర- ఉంగుటూరు :** మానవత స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణ పురంలో

శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉషోదయ హైస్కూల్ నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ గ్రామ పురవీధుల మీదుగా సాగింది. ర్యాలీలో మానవత సంస్థ రీజనల్ చైర్మన్ పుప్పాల గోపి, ఉంగుటూరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వేగేశ్న రంగరాజు, కార్యదర్శి గంజి రవికుమార్, గుణ్ణం బుల్లెబ్బాయి, అడపా శ్రీనివాసరావు, కొండ్రెడ్డి, సర్వేశ్వరరావు, బొమ్మిడి అప్పారావు, సూర్యనారాయణ, నేదూరి గంగాధర్, సతీష్ రామిరెడ్డి వెంకటరెడ్డి, ఉషోదయ హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, మానవత సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ఎమ్మెల్యే ఆరిమిల్లి సాయం

**విశాలాంధ్ర-తణుకు:** కె సముద్రపు గట్టు గ్రామానికి చెందిన చేబ్రోలు బసవయ్య అనే విద్యార్థి ఐఐటి లక్నో లో ఎంఎస్సి డేటా సైన్స్ చదివేందుకు ఆర్థిక సమస్య కారణంగా ఇటీవల ట్విట్టర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మినిస్టర్ లోకేష్ సహాయం కోరారు.

చదువుకు ఆర్థిక సమస్య అడ్డురాకూడదు అనే ఉద్దేశంతో వెంటనే స్పందించి సహాయం కోరిన బసవయ్యకు నాలుగు సెమిస్టర్ లకు రూ.4 లక్షలకు, మొదటి సెమిస్టర్‌కు రూ.1 లక్ష 16 వేల ఆర్థిక సహాయాన్ని లోకేష్ సహకారంతో శనివారం క్యాంపు కార్యాలయంలో తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆ మొత్తం చెక్ రూపంలో బసవయ్యకు అందించారు.

## తరలిపోతున్న ఆయిల్, గ్యాస్ నిక్షేపాలు

**విశాలాంధ్ర -భీమవరం:** కృష్ణ, గోదావరి బేసిన్ లో వెలికితీసిన ఆయిల్, గ్యాస్ నిక్షేపాలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని వీటితో రాష్ట్రానికి ఒరిగిందేమీలేదని ఆల్ ఇండియా అగ్రగామి కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు లంక కృష్ణమూర్తి విమర్శించారు. శనివారం ఆయన భీమవరం మీడియాకొక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ రాష్ట్రం నుండి తరలిపోతున్న ఆయిల్, గ్యాస్ మీద 50 శాతం ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 12న విజయవాడలో వివిధ రాష్ట్ర రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు వద్దే శోభనాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఆయిల్ గ్యాస్ మీద వచ్చే ఆదాయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని చర్చ జరిగిందని ఆయన వివరించారు. కృష్ణా, గోదావరి బేసిన్ లో ఆయిల్ రిఫైనరీని నెలకొల్పాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## క్రీడలు మానసిక వికాసానికి దోహదం

**విశాలాంధ్ర-భీమడోలు:** క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మావతి తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న శ్రీమాధురి జూనియర్ కళాశాల భీమడోలులో పలు క్రీడల పోటీలు, దేశభక్తి గేయాల పాటల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వం పోటీలు కర్రే ప్రేమ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. క్రీడలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు శనివారం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా భీమడోలు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. పద్మావతి పాల్గొన్నారు. పద్మావతి మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసానికి ఆటలు ఎంతో ముఖ్యమని, విద్యార్థుల్లో పోటీ తత్వం పెంపొందించుకోవాలని తెలియజేశారు.విశిష్ట అతిథిగా హాజరైన ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ ఆటల ద్వారా ఎన్నో ఉద్యోగ అవకాశాలు సంపాదించుకోవచ్చునని తెలియజేశారు. విజేతలను ఎంపీడీవో, ఎంఈఓ అభినందించారు.ఎంపీడీవో,ఎంఈఓ, చేతులమీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, కేసరి, కళాశాల ఇన్చార్జి పెనుమూడి బాలు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

**విశాలాంధ్ర-వీరవాసరం:** విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడి చంపడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని మండల ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థిని హత్యాచారానికి కారకులైన దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలు 24 గంటలు నిలిపి వేయాలనే నిర్ణయానికి మద్దతుగా తాము కూడా మండల వ్యాప్తంగా 24 గంటలు వైద్య సేవలు నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని ఇటువంటి అమానుష ఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలను రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భోను సూర్యనారాయణ, గోపా సురేష్, దేవ రామకృష్ణ, వీదే సురేష్, రాజు, శివ, సత్తార్, బొక్కా సూర్యనారాయణ, కేవీఆర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు రక్షణ కల్పించాలి

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** వైద్యులకు రక్షణ కల్పించాలని కొయ్యలగూడెం ఆరోగ్య ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు కే.లక్ష్మణ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండు చేశారు. పట్టణంలో జాతీయ రహదారిపై ఉన్న వినాయకుని ఆలయం నుండి ఆరోగ్య ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపుల యాజమాన్యాల వారు, రక్త పరీక్ష కేంద్రాల టెక్నీషియన్లు ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ చెల్లన్న దొరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లోని కోల్ కత్తా మెడికల్ కాలేజీలో పి.జి మెడికల్ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం, హత్య ఘటన చాలా తీవ్రమైన సంఘటన అని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని, ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వైద్య విద్యార్థినిని అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అభిషా పిల్లల ఆసుపత్రి వైద్యులు ఎం. గుణశేఖర్, లలిత ప్రియ ఆర్థోపెడిక్ హాస్పిటల్ వైద్యులు రాజశేఖర్, శ్రీఆరోగ్య ఆసుపత్రి వైద్యులు నరహర శెట్టి సతీష్, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు ఆనందం సుబ్బారావు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్, అధ్యక్షులు ప్రసాద్‌రావు, గుడిమెట్ల గంగాధరరావు,ప్రైవేటు ఆసుపత్రుల సిబ్బంది, పి ఎంపి అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు వారు, రక్త పరీక్ష కేంద్రాల టెక్నీషియన్లు పాల్గొన్నారు.

**నరసాపురంలో :** ఈనెల 8వ తేదీన కలకత్తాలో జరిగిన ఒక ట్రైని పిజి వైద్య విద్యార్థినిని అతి దారుణంగా మానభంగం చేసి ప్రాణాలు తీసిన మృగాలను వెంటనే శిక్షించాలని శనివారం

శివాలయం సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. శివాలయం సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు కాలినడకతో " నో ప్రొటెక్షన్ నో సర్వీస్, యు వాంట్ జస్టిస్" అంటూ నినాదాలు చేస్తూ సబ్ కలెక్టర్ అచ్యుత్ అంబరీష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు బల్ల మురళి మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ పిలుపుమేరకు నాన్ ఎమర్జెన్సీ కేసులను నిలిపివేస్తామన్నారు. సమాజంలో మహిళకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థినిని అంత దారుణంగా మానభంగం చేయడమే కాకుండా ప్రాణాలను కూడా తీసివేయడం ఎంతో బాధాకరమన్నారు. దీనిపై ఇప్పటివరకు ప్రభుత్వ యంత్రాంగాలు స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. మహిళల వైద్యులకు ప్రత్యేకమైన చట్టాలను రూపొందించాలంటూ ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, తులసి హాస్పిటల్, గణేష్ హాస్పిటల్,శ్రీసూర్య హాస్పిటల్, వరలక్ష్మి హాస్పిటల్, జానకిహాస్పిటల్, ఆర్ఎంపీ డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొని నిరసన కార్యక్రమం చేపట్టారు.

**టి నరసాపురంలో :** కోల్‌కతా వైద్య కళాశాలలో మహిళా డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ వైద్య సిబ్బంది మండల కేంద్రమైన టి నరసాపురంలో నల్ల రిబ్బన్ లు ధరించి ప్లకార్డులతో

నిరసన ప్రదర్శన చేశారు. ముందుగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన ప్రదర్శన చేసి ప్రధాన సెంటర్లో మానవ హారం నిర్వహించారు. అ.ర.సం రాష్ట్ర కార్యదర్శి బి ఎన్ సాగర్, మండల వైద్యాధికారిణి డాక్టరు జె. కల్పనారాణి మాట్లాడుతూ మహిళల పట్ల సమాజంలో జరుగుతున్న దురాగతాలను తీవ్రంగా ఖండించారు. మహిళలకు ఆలోచన, వివేచన ఉంటాయని సమాజం గుర్తించాలని అన్నారు. ఈ ర్యాలీ ప్రదర్శనలో డాక్టర్ ఆర్ ఫణీంద్రబాబు, ఎంఎన్ఓ ఖాదర్ భాషా, విజన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ పురం శ్రీనివాస్, సాయి సూర్య హైస్కూల్ ప్రధానోపాధ్యయులు కె. పవన్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సిహెచ్ కె రాజు, సొంగా సిద్ధు, నాగబాబు, ఆశా కార్యకర్తలు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**కుక్కునూరులో :** కలకత్తా నగరంలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన ఆత్యాచారం నిందితులను కఠినంగా శిక్షించాలని కుక్కునూరు సీపీఐ మండల సమితి కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కలకత్తా ఘటన యావత్ దేశాన్ని కన్నీళ్లు పెట్టించదని ఆత్యాచారం చేసి ఆపై హత్యకు పాల్పడిన కామాంధులను నడిరోడ్డుపై ఉరి తీయాలని డిమాండ్ చేశారు. దేశంలో చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలు, లైంగిక దాడులు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయని ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రకటన చేసిన వారిలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కొన్నె లక్ష్మయ్య, ఐతా, సురేష్, కూరకుల బాబూరావు ఉన్నారు.

**బుట్టాయిగూడెంలో:** కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ బుట్టాయిగూడెం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల, విద్య రోహిణి హైస్కూల్, జూనియర్

కళాశాల విద్యార్థులు, స్థానిక వైద్యులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు 'ప్రాణం పోసే వారి ప్రాణం తీయొద్దు', వీ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేస్తూ స్థానిక నెహ్రూ బొమ్మ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ వసుంధర, విద్యా రోహిణి కరస్పాండెంట్ కె. రామకృష్ణ మాట్లాడుతూ పైశాచికంగా ప్రవర్తించి దారుణానికి ఒడిగట్టిన వ్యక్తులను చట్ట ప్రకారం శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం స్థానిక ఇన్చార్జి తహసీల్దారు రమేష్‌కు వినతి పత్రం అందజేశారు.

## ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర-జీలుగుమిల్లి :** ఏజెన్సీలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జంగారెడ్డిగూడెం వారికి కృతజ్ఞతలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం కామయ్యపాలెం జడ్పీ హైస్కూల్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి మెడికల్ క్యాంపులు మిగిలిన మండలాలలో కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు .వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రభుత్వ వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన దారుణమని అన్నారు.ఈ దారుణానికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 15 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సీఈఓ వల్లూరి రవితేజ ,వైద్యులు జే. మల్లోత్రా, డి. జోష్నారాణి ,పి. సాయినాథన్ రెడ్డి, సిబ్బంది వి. నరేంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అత్యాచారఘటనపై దర్యాప్తు

**విశాలాంధ్ర-లింగపాలెం:** కలరాయనగూడెంలో వివాహితపై అత్యాచార యత్నానికి పాల్పడబోయిన వ్యక్తిని శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన వివాహితపై అత్యాచారయత్నానికి పాల్పడబోయిన సంఘటనపై ధర్మాజీగూడెం పోలీసులకు బాధితురాలు,ఈమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించి నిందితుడు కె.సాల్మన్ రాజు పోలీసులకు మరో ఫిర్యాదు చేశాడు.తనపై నిందారోపణలు చేస్తున్నారని తాను ఎటువంటి నేరానికి పాల్పడలేదని అంటున్నాడు.పాత కక్షలు పురస్కరించుకొని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తనపై దాడి చేసి దాని నుంచి తప్పించుకోవటానికి ఆరోపణలు చేస్తున్నారని, దాడి చేయడం వల్ల తాను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని పేర్కొన్నాడు. ఇటువంటి ఆరోపణ వల్ల తాను తన కుటుంబ సభ్యులమంతా ఆత్మహత్యకు పాల్పడతామని అంటున్నాడు.దీంతో గ్రామంలో జరిగిన ఈ సంఘటన చర్చనీయాంశ మైంది. ఈ సంఘటనపై పోలీసుల దర్యాప్తులో వాస్తవాలు వెల్లడవుతాయని భావిస్తున్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన సదస్సు, ర్యాలీ

**విశాలాంధ్ర - తణుకు :** కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తణుకు మండల యూనిట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్యాన్సర్ వ్యాధి పై అవగాహన సదస్సు ,ర్యాలీ కార్యక్రమం లో తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల క్యాన్సర్ బారిన పడి 3 వ స్టేజ్, 4 వ స్టేజ్ కి వచ్చే వరకు తెలుసుకోలేక అనేకమంది మరణిస్తున్నారని అన్నారు. క్యాన్సర్ బారిన పడకుండా జీవన విధానాన్ని ప్రతి ఒక్కరు మార్చుకోవాలనివ తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆరిమిల్లి అన్నారు.

## ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవం

**విశాలాంధ్ర -భీమవరం:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్ల్యూజే) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమవరం ఏరియా ప్రెస్‌క్లబ్, ఏపీడబ్ల్యూజే సంయుక్త ఆధ్వర్యంలో 68వ ఆవిర్భావ దినోత్సవం సిఐటియు భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీని యర్ పాత్రికేయులు జె.వెంకటేశ్వరరావును సన్మానిం చారు. ముఖ్య అతిథిగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు వి.ఎస్.సాయిబాబా హాజరయ్యారు. అధ్యక్షత వహించిన భీమవరం ఏరియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కె.వి.ప్రసాద్ మాట్లాడుతూ 1957 ఆగస్టు 15న ఆవిర్భవించింది మొదలు నేటి వరకు అంచె లంచెలుగా ముందుకు దూసుకుపోతోం దన్నారు. నేటికి 67 సంవత్సరాలు పూర్తి చేసుకుని 68వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం అభినందనీయ మన్నారు. సీనియర్ పాత్రికేయులు ఎర్రంశెట్టి గిరిజాపతి మాట్లాడుతూ జేవియర్ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో అనేక వేలమంది జర్నలిస్టులు ఆయన శిష్యులేనని కొనియాడారు. అప్పట్లో విలువలతో కూడిన జర్నలిజం ఉండేదని ఇప్పుడు అది కనుమరుగైందని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ పాత్రికేయులు జె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1979లో ఈనాడులో ప్రారంభ మైన తన జర్నలిజం అనేక మలుపులు తిరుగుతూ చివరికి భీమవరంలోనే అస్త్రం సాయంకాల దినపత్రికలో ఎడిటర్‌గా పనిచేశా నని, అప్పట్లో వార్తలు సేకరించడానికి ఎంతో కష్టపడాల్సి వచ్చేదని ఇప్పుడు ఎక్కడికి వెళ్ళకుండానే చేతిలో చరవాణి ఉంటే చాలు వార్తలు వచ్చేస్తున్నా యని అన్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు వి.సాయి బాబా, సీనియర్ పాత్రికేయుడు ఎర్రంశెట్టి గిరిజాపతి, ప్రధాన కార్యదర్శి కమ్మిల హనుమంత రావు, కోశాధికారి జి.శ్రీనివాస్, సహాయ, కార్య దర్శులు బొక్కా రామాంజనేయులు (నాని), ఆది నిమ్మల, కార్యవర్గ సభ్యులు కె.మధు భాస్కర్, కె.రాజశేఖర్, టి.అయ్యప్పా, విసివి అయ్యప్పా, ఎన్.నాగరాజు, కే.తేజారావు తదితరులు పాల్గొన్నారు.

**కైకలూరులో :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కైకలూరు నియోజక వర్గ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోశాధికారి, కైకలూరు నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఏ.వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఏపీయూ డబ్ల్యూజే యూనియన్ జెండాను ఎగురవేశారు. అనంతరం కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు,పండ్లు పాత్రికేయుల చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వా నికి అను సంధానంగా పనిచేసే రంగమే మీడియా అన్నారు. సమాజంలో మీడియా రంగానికి

ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెడుపై యుద్ధం చేస్తూ మంచిని బ్రతికిస్తూ జర్నలిస్టులు ముందుకు సాగాలన్నారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేసే యూనియన్ ఏపీయూ డబ్ల్యూజే అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి విశేష కృషి చేసే యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అన్నారు. కైకలూరు మండల అధ్యక్షులు భాష్యంబోయిన శ్యామలరాజు సభాధ్యక్షత వహించగా జిల్లా జాయింట్ సెక్రటరీ పెద్ది సురేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు అంకెం రాము,సీనియర్ పాత్రికేయులు గొర్తి రాధాకృష్ణ, కసాగాల శ్యామ్ సువర్ణ రాజు, జి.దుర్గారావు, నిక్కు శంకర్, నరసింహారావు, మోరు సుబ్రహ్మణ్యం, బుంగా సంజీవరావు, కిరణ్,గుడివాడ గణేష్, బుజ్జి, రాజేష్, అనిల్, తరుణ్, పాండు, కిషోర్, స్టాలిన్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఫైళ్ళు దగ్ధంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆరా

**విశాలాంధ్ర-ఏలూరు:** ధవళేశ్వరంలోని పోలవరం కుడికాలువ భూసేకరణ కార్యాలయంలో ఫైళ్ళ దగ్ధం ఘటనపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆరా తీశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆయన ఆదేశించారు. దోషులు ఎవరైనా, ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## నాగేశ్వరరావు మృతి పొగాకు పనివారల సంఘానికి తీరనిలోటు

### - ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు

**విశాలాంధ్ర-ఏలూరు:** ఏలూరు నగర పొగాకు పనివారల సంఘం (ఏఐటీయూసీ) అధ్యక్షులు జోగి నాగేశ్వరరావు మృతి నగర పొగాకు పనివారల సంఘానికి, ఆయన కుటుంబానికి, తీరని లోటు అని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం నాడు జోగి నాగేశ్వరరావు కుమారులు జోగి సుబ్రహ్మణ్యం నాగరాజు లను పొగాకు పనివారల సంఘ నాయకులు బండి వెంకటేశ్వరరావు, కార్యదర్శి పుప్పాల శ్రీనివాసరావు, కోశాధికారి చింతపల్లి కూర్మారావు, ఉపాధ్యక్షులు బరగడ పోతురాజు, నాగేశ్వరరావు పనిచేస్తున్న ముఠా మేస్త్రి కాట్రు

వెంకటేశ్వరరావు, కలిసి నాగేశ్వరరావు కుటుంబానికి సంఘం నుంచి రూ.10వేలు, పనిచేస్తున్న షాపు యజమాని నుండి రూ.15 వేలు మొత్తం రూ.25వేలు అందజేశారు.

**మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామా: మొదటి అంతస్తు, నెం.8-1289, అమాలపురం రోడ్డు, ఆంధ్రాబ్యాంకు దగ్గర, వడ్డేశ్వరం, రావులపాలెం, ఆంధ్రప్రదేశ్-533 238 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన దసరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

**వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం.** XRESRMY00768423/ 943550, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామ:-** శ్రీ బృందావనం సుధాకర్, తండ్రి: గంగాధరర / శ్రీమతి బృందావనం లక్ష్మీ రాజేశ్వరి, భర్త: సుధాకర్ & సర్వే నెం:12/3 యస్, డోర్ నెం:2-194, మీర్ల వీధి దగ్గర, రైలి, ఆత్రేయపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 236 మరియు **హామీదారు పేరు మరియు చిరునామ:** శ్రీ & శ్రీమతి మణ్యం రాంబాబు, తండ్రి: మరసన్న, డోర్ నెం.1-72, గొల్లల వీధి దగ్గర, రైలి, ఆత్రేయపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 236 **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,47,466/- (ఒక లక్ష నలభైఏడువేల నాలుగువందల అరవైఆరు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:** 12-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి జిల్లా, ఆత్రేయపురం, రైలి, మీర్ల వీధి దగ్గర, డి.నెం.2-194, సర్వే నెం.12/3 యస్ లోని 872 చ॥అడుగులు కలిగిన భవనము యొక్క **హద్దులు:** పడమర: సింగం తయ్యాకు చెందిన ఇల్లు, తూర్పు: కాశింరెడ్డి పుల్లయ్య గారి ఇల్లు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: డ్రయిన్.

**వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం.** XRESRPL00907899/1143066, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామ:-** శ్రీ చిట్టూరి రాజారత్నం, తండ్రి: సత్యనారాయణ్ / శ్రీమతి చిట్టూరి హిమబిందు, భర్త: రాజాత్నం & సర్వే నెం.12/3, డి.నెం.10-83, తిరుమల నగర్, రైలి, ఆత్రేయపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 236 మరియు **హామీదారు పేరు మరియు చిరునామ:** శ్రీ కందుల సత్యనారాయణ, తండ్రి: సాంబయ్య, డి.నెం.1-78, తిరుమల నగర్, రైలి, ఆత్రేయపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 236 **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,61,113/- (ఒక లక్ష అరవైఒక్కవెయ్యి నూటపదమూడు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:** 12-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి జిల్లా, ఆత్రేయపురం, రైలి, తిరుమల నగర్, డి.నెం.10-83, సర్వే నెం.12/3లోని 617 చ॥గు॥ల విస్తీర్ణములోని భవనమునకు **హద్దులు:** పడమర: చిట్టూరి నాగేశ్వరరావు గారి ఇల్లు, తూర్పు: జుతుగ వెంకట్రావు గారి ఇల్లు మరియు దారి, దక్షిణం: పొలివెల పనపయ్య గారి ఇల్లు, ఉత్తరం: తోరేటి నాగేశ్వరరావు గారి ఇల్లు మరియు దారి.

**వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం.** XRESRPL00929078/ 1162218, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామ:-** శ్రీ యార్లగడ్డ సుందరావు, తండ్రి: యోహాను / శ్రీమతి యార్లగడ్డ జయశ్రీ, భర్త: సుందరరావు & సర్వే నెం.45/4, డి.నెం.3-393, జగజ్జీవన్‌రావు వీధి, ఊబలంక, రావులపాలెం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 249 మరియు **హామీదారు పేరు మరియు చిరునామ:** శ్రీ ముల్లపర్తి చిన్నా, తండ్రి: సూర్యప్రకాష్, డి.నెం.3-34, జగజ్జీవన్‌రావు వీధి, ఊబలంక, రావులపాలెం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 249, **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,19,614/- (ఒక లక్ష పందొమ్మిదివేల ఆరువందల పద్నాలుగు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:** 13-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం, ఊబలంక, జగజ్జీవనరావు వీధి, డి.నెం.3-393, సర్వే నెం.45/4లోని 459 చ॥అడుగుల విస్తీర్ణములోని భవనమునకు **హద్దులు:** పడమర: చింతా నూకరాజు గారి స్థలం, తూర్పు: యార్లగడ్డ ప్రకాష్ గారి ఇల్లు, దక్షిణం: పంచాయితి రోడ్డు, ఉత్తరం: వెర్రిపి జీవరత్నం గారి స్థలం.

**వ.నెం.4, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం.** XRESRMY00893478/ 1102524, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామ:-** శ్రీ పాలివెల రాజు, తండ్రి: ఆశీర్వాదం / శ్రీమతి పాలివెల వాణి, భర్త: రాజు & సర్వే నెం.46/6, డి.నెం.3-151, యస్‌సి పేట, వేదిరేశ్వరం, రావులపాలెం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 238 మరియు **హామీదారు పేరు మరియు చిరునామ:** శ్రీ యార్లగడ్డ శేఖర్ బాబు, తండ్రి: జెమ్స్, డి.నెం.4-155/2, యస్‌సి పేట, వేదిరేశ్వరం, రావులపాలెం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 238, **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,87,627/- (ఒక లక్ష ఎనభైఏడువేల ఆరువందల ఇరవైఏడు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:** 13-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం, తహసీల్, వేదిరేశ్వరం, సర్వే నెం.46/6, డి.నెం.3-151యస్ లోని 55 చ॥మీ॥ల విస్తీర్ణములోని 41 చ॥మీ॥ల బిల్టప్ ఏరియా కలిగిన భవనమునకు **హద్దులు:** ఉత్తరం: పంటకాలువ, దక్షిణం: పంచాయితి రోడ్డు, తూర్పు: వీధి రాణి గారి ఇల్లు, పడమర: టీకి చంటి గారి ఇల్లు.

**వ.నెం.5, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం.** XRESRAR01001549 / 1287038, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామ:-** శ్రీ డాకి వీరవెంకట శ్రీనివాసరావు, తండ్రి: కృష్ణమూర్తి / శ్రీమతి డాకి ప్రియాంక, భర్త: వీరవెంకట శ్రీనివాసరావు, డాకి కృష్ణమూర్తి, తండ్రి: వెంకన్న & సర్వే నెం.88/2, డి.నెం.2-172, అద్దంకివారి లంక, మోతవారిపేట, కోరుమిల్లి, కపిలేశ్వరపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 228 మరియు **హామీదారు పేరు మరియు చిరునామ:** శ్రీ డాకి ఏడు కొండలు తండ్రి: మన్నియ్య, డి.నెం.1-85, అద్దంకివారి లంక, మోతవారిపేట, కోరుమిల్లి, కపిలేశ్వరపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 228, **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,78,968/- (ఒక లక్ష డెబ్బైఎనిమిదేవల తొమ్మిదివందల అరవైఎనిమిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:** 13-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి జిల్లా, కపిలేశ్వరపురం, కోరుమిల్లి, మోతవారిపేట, అద్దంకివారి లంక, డి.నెం.2-172, సర్వే నెం.88/2లోని 600 చ॥అడుగులు కలిగిన భవనమునకు **హద్దులు:** పడమర: పంచాయితి రోడ్డు, తూర్పు: కొల్లాటి ఆంజనేయులు గారి ఇల్లు, దక్షిణం: పాము సత్యనారాయణ గారి ఇల్లు, ఉత్తరం: డాకి ఏడు కొండలు గారి ఇల్లు.

**వ.నెం.6, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం.** XRESRPLO1003930/ 1293125, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామ:-** శ్రీ కొల్లి నానాజి, తండ్రి: పల్లం రాజు / శ్రీ కొల్లి పల్లం రాజు, తండ్రి: ధనరాజు, శ్రీమతి కొల్లి చిన్న చిట్టెమ్మ, భర్త: పల్లం రాజు & సర్వే నెం.324, డి.నెం.5-305, జాషువా నగర్, వనపల్లి, కొత్తపేట, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 228 మరియు **హామీదారు పేరు మరియు చిరునామ:** శ్రీ కొల్లి రాముడు, తండ్రి: ధనరాజు, డి.నెం. 5-274, జాషువా నగర్, వనపల్లి, కొత్తపేట, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 228, **డిమాండ్ నోటీసు తేది:** 20-10-2023, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,55,327/- (ఒక లక్ష యాభైఐదువేల మూడువందల ఇరవైఏడు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:** 13-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట, వనపల్లి, జాషువా నగర్, డి.నెం.5-305, సర్వే నెం.324లోని 1306 చ॥అడుగులు కలిగిన భవనమునకు **హద్దులు:** పడమర: రాయి అర్జున్ గారి ఖాళీ భూమి, తూర్పు: రాయి వెంకటేశ్వరరావు గారి ఇల్లు, దక్షిణం: పంచాయితి రోడ్డు, ఉత్తరం: రాయి వీరయ్య గారి ఇల్లు.

**వ.నెం.7, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం.** RESRMY00895395/ 1103785, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామ:-** శ్రీ మాగపు ఏడు కొండలు, తండ్రి: మీరా సాహెబ్ / శ్రీమతి మాగపు దుర్గ, భర్త: ఏడు కొండలు & సర్వే నెం.158/4, డి.నెం.3-92, మహాలక్ష్మీ నగర్, మోడెకుర్రు, కొత్తపేట, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 239 మరియు **హామీదారు పేరు మరియు చిరునామ:** శ్రీ నాగ బత్తుల నర్సేర కుమార్, తండ్రి: లాజర్, డి.నెం.3-178, మహాలక్ష్మీ నగర్, మోడెకుర్రు, కొత్తపేట, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533 239, **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,86,350/- (ఒక లక్ష ఎనభైఆరువేల మూడువందల యాభై రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:** 13-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట, మోడెకుర్రు, మహాలక్ష్మీ నగర్, డి.నెం.3-92, సర్వే నెం.158/4లోని 832 చ॥అడుగులు కలిగిన భవనమునకు **హద్దులు:** పడమర: మూర్త సూర్యనారాయణ గారి ఇల్లు, తూర్పు: బీర నాగమణి గారి ఇల్లు, దక్షిణం: పంచాయితి రోడ్డు, ఉత్తరం: పంచాయితి రోడ్డు.

**వ.నెం.8, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం.** XRESGPRO1067819/ 1400848, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామ:-** శ్రీ పాకా జగదీశ్వరరావు, తండ్రి: కృష్ణ / శ్రీమతి పాకా రాణి, భర్త: కృష్ణ, యస్ నెం.642, హెచ్ నెం.1-83/1, అంబేద్కర్ వీధి, చెరుకుమిల్లి, గోపాలపురం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534316 మరియు **హామీదారు పేరు మరియు చిరునామ:** శ్రీ జుత్తిగ వంశీ, తండ్రి: శ్రీనివాసు, హెచ్‌నెం.1-61, అంబేద్కర్ వీధి, చెరుకుమిల్లి, గోపాలపురం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534316, **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,19,614/- (ఒక లక్ష పందొమ్మిదివేల ఆరువందల పద్నాలుగు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:** 13-08-2024, స్థిరాస్తి వివరములు: ఎపి, పశ్చిమ గోదావరి, గోపాలపురం, చెరుకుమిల్లి, అంబేద్కర్ వీధి, హెచ్ నెం.1-83/1, యస్‌నెం.642లోని 1742 చ॥అడుగులునకు **హద్దులు:** పడమర: యర్ల ప్రకాశం గారి ఖాళీ స్థలం, తూర్పు: పాకా శ్రీను గారి ఖాళీ స్థలం, దక్షిణం: గూడా బ్రహ్మయ్య గారి ఖాళీ స్థలం, ఉత్తరం: పంచాయితి రోడ్డు.

స్థలం: రావులపాలెం | సం/- అధీకృత అధికారి
**తేది: 13-08-2024** | M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## జాతీయ పత్రికారంగ ఉద్యమంలో ఏపీయూడబ్ల్యూజే కీలకం



**విశాలాంధ్ర - ముదినేపల్లి :** జాతీయ పత్రిక రంగ ఉద్యమంలో ఏపీయూడబ్ల్యూజే కీలక పాత్ర పోషిస్తుందని ఏలూరు జిల్లా యూనియన్ కమిటీ సభ్యులు వనాబత్తిన విజయకుమార్ అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చిలకలపల్లి నాగరాజు జెండా స్తూపం పై జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ 1957లో 36 మంది సభ్యులతో ప్రారంభమై రాష్ట్ర విభజన జరిగిన సమయానికి 16400 మందికి పైగా ఐజేయు అనుబంధ రాష్ట్ర సంఘాల్లో అతి పెద్ద యూనియన్ గా గుర్తింపు పొందిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు సాగిస్తున్న యూనియన్ ఇంకను విజయ పదంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు చంద్రశేఖర్, పరిసే నందీశ్వరరావు, బివి నరసింహారావు , నల్లపు శివ , బొర్రా శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాల పరీక్షకు ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్

### ఉభయగోదావరి జిల్లాల ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీనివాస్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాల పరీక్షకు వేగవంతంగా ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనం కేంద్రప్రభుత్వం ప్రజలవద్దకు తీసుకు వచ్చారు అని ఉభయగోదావరి జిల్లాల ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీనివాస్ మీడియాతో వెల్లడించారు. ఈసందర్భంగా ఐదు బిల్డింగ్స్ సెంటర్ పైడా వారి వీధిలో ఉన్న ఫుడ్ అండ్ సేఫ్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ముఖ్య ఉద్దేశ్యం. వీధుల్లో పట్టణాల్లో వండే ఆహారపదార్థాలు పై నాణ్యతను తెలుసుకోవాలంటే కన్స్యూమర్స్ ఈ వాహనంలో కొద్దిపాటి పరీక్ష రుసుము చెల్లించి అక్కడికక్కడే వచ్చే రిపోర్ట్స్ ద్వారా కన్స్యూమర్స్ వారి అనుమానాన్ని నివృత్తి చేసుకోవచ్చు అని అన్నారు. గతంలో అయితే ఒక రిపోర్ట్ రావాలంటే హైదరాబాద్ లాబ్ టెస్టింగ్ వెళ్లి వచ్చే సరికి ఎన్నో రోజులు సమయం పట్టేవి దని ఇప్పుడు రెడి టు రిపోర్ట్ అనే విధంగా ఈ ఆన్ వీల్స్ వాహనం మన రాష్ట్ర ప్రభుత్వంకి పంపించడం జరిగింది అన్నారు. ఇంకా దీనికి బడ్జెట్ డ్రైవర్ కేటాయించలేదు అన్నారు. త్వరలో ప్రజల ముందుకు వస్తుంది అన్నారు. ప్రజల ఆరోగ్యమే ఫుడ్ సేఫ్టీ అధికారుల లక్ష్యం అన్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు వున్నారు.

## బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినందని సమాఖ్య అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణ మూర్తి తెలిపారు. సమాఖ్య లయన్స్ ఎలైట్ క్లబ్ సంయుక్తాధ్వర్యంలో గతంలో ఎన్నడూజరగని విధంగా భారీ సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు. తొలుత రామారావు పేటలో వున్న ఇంద్రగంటి శ్రీనివాస్ కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఎగురవేసి సభ్యుల గౌరవవందనాన్ని స్వీకరించిన అనంతరం పసుమర్తి ప్రసంగిస్తూ స్వేఛ్ఛాయుత వాతావరణం కలుగలేదని రోజురోజుకూ బ్రాహ్మణుల స్థితిగతులు దారుణంగా వున్నాయని. విద్యా,ఉపాధి రంగాలలో చాలా అన్యాయానికి గురౌతున్నామని ఆవేదన వ్యక్తంచేసారు. కార్యదర్శి ప్రొద్దుటూరు బాలాజీ విశ్వనాథ్ అందరికి స్వాగతం పలికి భారతమాత చిత్రపటంతోపాటు గాయత్రీదేవి ఫోటో లకు పూలమాలలు వేసి భక్త్యాంజలి ప్రకటించి పలువురు ప్రసంగించారు. లయన్స్ పాస్టు డిస్ట్రిక్ట్ గవర్నర్ సేవాభిలాషి ముంజులూరు విశ్వేశరరావు ఆధ్వర్యంలో మాజీ కార్పోరేటర్ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న స్వీయపర్యవేక్షణలో ఇంద్రగంటి శ్రీనివాస్ తయారు చేయించిన 365 అడుగులు కల్గిన జాతీయ పతాకర్యాలిని టూటౌన్ సెంటర్ నుండి మెయిన్ రోడ్ మీదుగా దేవాలయం వీది, బాలాజీ చెరువు, త్రిపురసుందరి గుడి, వివేకానంద పార్కు, సుకాలమ్మ గుడి మీదుగా రాజా ట్యాంకు వరకు భారీర్యాలి నిర్వహించారు. అనంతరం పార్కులోవున్న భారతమాత విగ్రహంతో పాటు అక్కడున్న స్వాతంత్రసమరయోధుల విగ్రహాలకు పుష్పమాలలు అలంకరించి జాతీయగీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా దివి శ్రీనివాస్ ఆచార్యులు, గరిమెళ్ల లక్ష్మీనారాయణ శర్మ, తనికెళ్ళ వెంకటరామయ్య శర్మ, ముఖ్య సలహాదారులు నాగ మహేశయా, ఎల్లాప్రగడ పద్మనాభ స్వామి, ఉపాధ్యక్షులు కడియాల సత్యనారాయణ మూర్తి, కార్యదర్శి బాలాజి విశ్వనాద్, ఉప కార్యదర్శి మర్ల జగన్నాధ్ శర్మ, కోశధికారిగా సాయిరాం శర్మ, లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు మైలవరపు సత్యనారాయణ (ఎమ్మెస్సార్) కార్యదర్శి కెవి వరప్రసాద్, వెంకట సుబ్బారావు, పాండురంగ విఠల్, కందాల రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తప్పిన ముప్పు

విశాలాంధ్ర - కరప : కరప గ్రామంలో తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఐసర్ వ్యాను అదుపుతప్పి ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన జరిగింది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అనంతపురం నుండి కాకినాడ వస్తున్న ఏపీ39 టీ7684 నెంబరువ్యాన్ టమాటాలు లోడ్ చేసుకుని కర్నూలు జిల్లాకు చెందిన బోయ శ్రీనివాస్ వ్యాన్ నడుపుకుంటూ కాకినాడ వస్తుండగా 17వ తేదీన శ్రీనవాస్ తన వ్యాన్ను వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ తెల్లవారుజామున 3.00 గంటలకు కరప సెంటర్ కు వచ్చుసరికి వేగాన్ని అదుపు చేయలేక కరప సెంటర్లో ఉన్న కరెంటు పోల్ను ఢీకొట్టాడు. డ్రైవర్ శ్రీనివాస్, క్లీనర్ ఈడిగ భాస్కర్కి రక్తపు గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో కరెంట్ పోల్ పక్కన ఉన్న కూల్ డ్రింక్స్ షాపు కూడా కొంతమేర ధ్వంసం అయినది.

# స్వచ్ఛమైన తాగునీరు సరఫరా ప్రభుత్వ లక్ష్యం..

### మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - పెరవలి : ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయ మని ఇది ప్రజల ప్రభుత్వం అని ఆంధ్రప్రదేశ్ పర్యా టక సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం పెరవలి మండలం ముత్యాల వారిపాలెంలో శ్రీనివాస ఇంజనీరింగ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ముత్యాలవారిపాలెం గ్రామస్తులు శానం సత్యనారాయణ విజయలక్ష్మి దంపతుల ఆర్థి క సహాయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ను మంత్రి దుర్గేష్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషా రావు ప్రారంభించారు. మంత్రి దుర్గేష్ ముత్యాల వారిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న భూసమేత వరనాదస్వామి వారి ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు . తదుపరి వాటర్ ప్లాంట్ దాతలను సన్మానించారు. ఈసందర్భంగా శ్రీనివాస ఇంజనీరింగ్ వర్క్స్ ప్రతినిధులు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు తమకు నచ్చాయని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన వలే మేము కూడా ప్రజలకి ఎంతో కొంత సేవ చేయాలని ఉద్దేశంతో గ్రామ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చ డానికి ఈవాటర్ ప్లాంట్ నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో పెర వలి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కార్నెర్ల సీతారాం ప్రసాద్ వైస్ ఎంపీపీ వెంద్ర శ్రీనివాస్ ముక్కామల సర్పంచ్ కేతా త్రిమూర్తులు ఎంపీటీసీ గండేపల్లి రామ కృష్ణ డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతి రాజు రవివర్మ మండల తెదేపా పార్టీ అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, ఎల క్ట్రికల్ ఏఈ ఎం డేవిడ్ నిచ్చల్, ముక్కామల పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, సిబ్బంది తెలుగు దేశం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోలకత్తా ఘటనను నిరసిస్తూ డాక్టర్లు ర్యాలీ

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వర పురం మండలంపలు యూనియన్లు ఏపీ పీహెచ్ డాక్టర్స్ అసోసియేషన్ ఏపీ మెల్ హ్ప్ అసోసియేషన్, ఏపీ స్టాఫ్ నర్సుల అసోసియేషన్, పలు వైద్య యూనియన్ల ఇచ్చిన పిలుపు మేరకు-కపిలేశ్వరం మండలం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్న పీహెచ్ వైద్యాధికారులు మరియు స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశాలు, తదితర క్యాడర్లకు సంబంధించిన అనేక మంది ఉద్యోగులు తమ నిరసన తెలియచేయడానికి కపిలేశ్వరం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. పాల్గొన్న వారందరూ కలకత్తాలో జరిగిన డాక్టర్ పై దాడిని నిరసిస్తూ వివిధ రకాలుగా ప్లేకార్డులతో తమ శాంతియుత నిరసన తెలియజేశారు. డాక్టర్ రాజకుమార్ సిహెచ్సి సూపరెంట్ మాట్లాడుతూ ఈ విధమైన దాడులు బహు హేయమైనవని ఆయన అన్నారు. వాకతిప్ప వైద్యాధికారులు డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ రాకేష్ మాట్ల డుతూ ఇది భారతదేశంలో ప్రతి పౌరుడు ఖండించవలసిన విషయం అని తెలియజేశారు. వర్క్ ప్లేస్ సేఫ్టీ, ఉమెన్స్ సేఫ్టీ ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. తదితర సిబ్బంది కూడా ఇది అందరూ ఖండించదగిన హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇందులో అచ్యుతాపురం వైద్యాదికారులు డాక్టర్ కరుణంద్రకుమారి, డాక్టర్ విజయదీపికా, డాక్టర్, రత్న కుమారి, వైద్య సిబ్బంది ఎంపీహెయో బిషప్, హెచ్ఈ రామారావు, ఎంపీహెస్ కామేశ్వరరావు, ఎంపీహెస్-శ్రీధర్ పలువురు ఎంఎలు, సూపర్వైజర్స్ ఆశాలు, నర్సులు, పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.

## యానాం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్య సిబ్బంది ఆందోళన

విశాలాంధ్ర - యానాం : యానాంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కోల్కత్తాలో వైద్యులపై జరిగిన దారు ణమైన ఘటనను నిరసిస్తూ యానాంలో వైద్యులు ఆందోళన చేశారు. యానాం ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో వైద్యులకు మెరుగైన, సురక్షితమైన సౌకర్యాలను కల్పించాలని, సూచించిన పది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వైద్య సిబ్బంది శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా యానాం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వైద్యులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోల్కతాలోని ఆర్జీ మెడికల్ కాలేజీలో ఇటీవల జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య సంఘటన, వైద్యులు కార్యాలయంలో హింస భావోద్వేగ ప్రభా వంతో పోరాడుతూనే ఉన్నారు. దురదృష్టవశాత్తు, పుదుచ్చేరిలోని ఆసుపత్రులలో వైద్యులు, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలపై అనేక సందర్భాల్లో దాడులు జరిగిన తర్వా త కూడా మా ఆరోగ్య సంరక్షణ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. పిజిఐఎంఏఆర్లోని మహిళలకి ప్రత్యేకించి విధి నిర్వాహణలో స్వీయ రక్షణ కల్పించాలని కోరారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వారికి సరైన భద్రతా ప్రమాణాలు లేకపోవడం వల్ల దుర్మార్గులు హింసకు పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే పది డిమాండ్లను పరిష్కరించి ఆసుపత్రి భద్రతను మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పుదుచ్చేరి హెల్త్ డైరెక్టర్, ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్, పరిపాలనాధికారికి అందజేసినట్లు తెలియజేశారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని, కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్న కుమారి అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం చైర్మన్ చాంబర్లో చైర్పర్సన్ భావన రత్నకుమారి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భావన రత్నకుమారి మాట్లాడుతూ కొవ్వూరు పట్టణం ఎంతో ప్రసిద్ధిగాంచినదని పవిత్రమైన గోదావరి నది తీరం గోష్పాద క్షేత్రం దేశ విదేశాలలో కొవ్వూరు పట్టణానికి ప్రాముఖ్యత ఉందని, అటువంటి కొవ్వూరు పట్టణంలో నివసిస్తున్న మనం పట్టణాన్ని అపరిశుభ్రంగా చేస్తున్నామన్నారు. రోడ్ల పక్కన చెత్త పడవేయకుండా మున్సిపల్ అధికారులకు తెలియజేసి అవసరమైన చోట్ల వేయాలని కోరారు.

## కౌలు కార్డులతో రైతులకు ఎంతో మేలు

విశాలాంధ్ర - రాజానగరం : కౌలు గుర్తింపు కార్డులు పొందడం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు అన్నారు. మండలంలోని నరేంద్రపురం గ్రామంలో ఈ పంట నమోదు ప్రక్రియను జెసి ఎస్.చిన్న రాముడు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.దీనిలో భాగంగా అక్కడి రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పని సరిగా పంట నమోదు చేసుకోవాలని,అదే విధంగా కౌలు రైతులు తాము సాగు చేస్తున్న పంటలను గుర్తింపు కార్డులు తీసుకోవాలని కోరారు.తద్వారా ప్రభుత్వం నుండే వచ్చే పథకాలు నేరుగా రైతులకు చేరతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధన రావు,తహశీల్దార్ ఎన్.లక్ష్మి లావణ్య,మండల వ్యవసాయ శాఖాధికారి ఎస్ కె ఇమామి ఖాసిం, విర్వోలు,వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఫణిమోహన్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - సీతానగరం: నూతన ఎస్ఐగా ఫణి మోహన్ బాధ్యతలు చేపట్టారు. రాజానగరం నియోజకవర్గంలోని సీతానగరం మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా రాజమహేంద్రవరం స్పెషల్ బ్రాంచ్ నుంచి వచ్చిన ఏ ఫణి మోహన్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఫణిమోహన్ మాట్లాడుతూ మండల ప్రజలందరూ పోలీసు లకు సహరించి శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. అలాగే ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు అయిన గంజాయి రవాణా, విక్రయాల పై ఏ విధమైన సమాచారం ఉన్న పోలీస్ స్టేషన్ కు తెలియచేయాలని కోరారు.

## అత్యాచారాలు అరికట్టాలి

విశాలాంధ్ర - అనపర్తి : దేశం, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలని ఇంకా కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో కోల్ కత్తా మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్ పై జరిగిన లైంగిక దాడి,హత్య నిరసిస్తూ అనపర్తి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ అధ్యక్షులు, అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. యావత్ భారత జాతి సిగ్గుపడేలా అత్యంత క్రూరంగా జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం ప్రతి ఒక్క హృదయాన్ని కలచి వేచిందని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కర్రి సునీల్ రెడ్డి, కర్రి వెంకట కృష్ణారెడ్డి,తేతలి వెంకట రామారెడ్డి,ఇంకా పలువురు డాక్టర్లు, ఏరియా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రాణాలను కాపాడే వైద్యుల ప్రాణాలకే రక్షణ లేకుండా పోయిందని, కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి కిరణ్ అన్నారు. ఆగస్టు 9వ తేదీ కలకత్తాలో వైద్య విద్యార్థినిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్లు వైద్య సిబ్బంది విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు కొవ్వూరు పట్టణ పురవీధుల గుండా నిరసన ర్యాలీ నిర్వహించి విజయ విహార్ సెంటర్ నందు మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థిని హత్య దారుణమైనదని ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని వైద్య విద్యార్థిని హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసి దోషులను రక్షించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని వైద్య విద్యార్థిని హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సత్యకుమారి, డాక్టర్ రజనీకుమారి, హెడ్ నర్స్ సిహెచ్ భాగ్యవతి బేబీ లక్ష్మీనారాయణ,ఫార్మసిస్ట్ మృదుల వాణి, సీనియర్ అసిస్టెంట్ నీరజ్ కుమార్ ఐ సి టి సి ఎల్ టి దుర్గాప్రసాద్ ఎస్ సత్యనారాయణ, గారపాటి రవి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి బిహెచ్ఎస్ ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ కళాశాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ బి డి ఎన్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాలంటరీ హెల్త్ సర్వీసెస్ ఎం జాన్ , శ్యామ్ ఆధ్వర్యంలో మీకు తెలుసా అనగా హెచ్ఐవి ఎయిడ్స్ , సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. హెచ్ఐవిని అరికట్టే మార్గాల గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ ఎస్ వెంకటేష్ కే మహీధర్ ఎంజి ప్రియాంక కరిష్మా, నాగేశ్వరరావు అధ్యాపకులు పాల్గొన్నారు

## మానవతా సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండల మానవతా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మండల మానవతా సంస్థ అధ్యక్షుడు కే రామరాజు రాష్ట్ర చైర్మన్ బలుసు సత్యనారా యణ మానవతా సభ్యులు తీగల రాజా పప్పు వెంకట రామారావు, ఈదువు గంటి నాగేశ్వరరావు, బండి సూర్యప్రకాశరావు, ఎలమాటి సత్యనారాయణ ఆచంట సుభాష్ చంద్రబోసు, ర్యాలీలో పాల్గొన్నారు ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవతా సంస్థ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటుందని అన్నారు. ఏ స్టేషన్లో పని చేసిన తనకు మానవతా సంస్థతో మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు దేవరపల్లి బీహెచ్ఈస్సార్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ కళాశాల ఆనంద్ ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆదేశం

విశాలాంధ్ర - కాకినాడ : గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసేలా వారం వారం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం గృహ నిర్మాణ పనుల పురోగతి, ఉపాధి హామీ పని దినాల పెంపు, అర్జీల పరిష్కారం, ఎస్డబ్ల్యూపీసీ షెడ్స్ నిర్మాణం, హౌస్ హోల్డ్ పల్స్ సర్వే తదితర అంశాలపై అన్ని మండల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ మున్సిపల్ కమిషనర్ భావన, హౌసింగ్, డీఆర్డీఏ, డ్వామా, పంచాయతీ, జిల్లా పరిషత్తు ఏపీ ఈపీడీసీఎల్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందుకు వారం వారం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధాన పరమైన ఆర్థిక అంశాలు మినహా మిగిలిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పనిదినాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలకు (ఎస్డబ్ల్యూపీసీ) సంబంధించి రెండు నెలలు లక్ష్యం నిర్దేశించుకుని అక్టోబర్ రెండు నాటికి జిల్లాలో అన్ని ప్రాంతాల్లో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. తాగునీరుకు సంబంధించి జిల్లాలో నిర్వహిస్తున్న హౌస్ హోల్డ్ పల్స్ సర్వే సక్రమంగా నిర్వహించి, సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ట్రైని కలెక్టర్ హెచ్ఎస్ భావన, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్, జెడ్పీ డిప్యూటీ సీఈవో ఎం రాంమ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం మల్లిఖార్జునరావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ ఎం భారతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు డ్వాక్రా మహిళలకు చేరడంలో సీసీ పాత్ర కీలకం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రభుత్వ పథకాలు డ్వాక్రా మహిళలు చేరడంలో సీసీల పాత్ర ఎంతో కీలకమని పిడిసెర్ప్‌డిఆర్డిఏ ఎన్.వి.వి.ఎస్.మూర్తి అన్నారు. మండల కేంద్రమైన రాజానగరంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐకెపీ ఏపీఎం కే.హేమ నాగ లక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న డ్వాక్రా రుణాలతో డ్వాక్రా సంఘం సభ్యులు జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని కోరారు. సంఘ సభ్యులు తీసుకున్న ఋణంతో జీవనోపాధి చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. ఎప్పటికప్పుడు గ్రూపు మీటింగ్ లు వివో మీటింగ్ లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ జనార్దన్ రావు, సిసిలు, అకౌంటెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపుస్మా నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర - తాళ్లపూడి: తాళ్లపూడి లోని మాంటిస్సోరి హై స్కూల్ నందు అపుస్మా కొవ్వూరు జోన్ నూతన కార్యవర్గ ఎన్నిక అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కొవ్వూరు జోన్ ప్రెసిడెంట్ గా వి వి అనీష్ ( మాంటిస్సోరి హై స్కూల్, తాళ్లపూడి) సెక్రటరీ గా పి వెంకటరత్నం ( సద్గురు హై స్కూల్ , కొవ్వూరు) ట్రెజరర్ గా ఎన్ తిమోతి ఎస్ బాబు ( సెంట్ లూయిస్ - చాగల్లు ) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను విద్యా శాఖ మంత్రి లోకేష్ తో చర్చించినట్లు, పై విషయాలపై అయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్ర ఈ సి మెంబర్లు ఎం రవి చంద్ర, పి గంగాధర రావు, జిల్లా జనరల్ సెక్రటరీ పి శివాజీ, జిల్లా ట్రెజరర్ పి సురేష్ లు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి సభ్యులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యల పరిష్కారానికి అపుస్మా కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గత పాలకవర్గ సభ్యులు వి నెల్సన్ ఆంటోని ( హోలీ ఎంజెల్స్ - కొవ్వూరు), సెక్రటరీ గణేశ్వరరావు (సూర్య స్కూల్, ఊనగట్ల) మరియు కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండలాల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## ప్రగతిలో న్యాయ విజ్ఞాన అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : జిల్లా జడ్జి , మండల న్యాయ అధికార సంస్థ చైర్మన్ చంద్రమౌళీశ్వరి ఆదేశానుసారం కళాశాల చైర్మన్ పరుచూరి కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్యానల్ లాయర్లు మడికి రాంబాబు, అత్తిలి ప్రభుజి, సకురు దుర్గారావు మరియు పలివెల చిన చంటి విచ్చేశారు. ఈ న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సులో పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ యాంటి రాగింగ్ ,ఎఫ్ఐఆర్లు చట్టాలపై అవగాహన కల్పించారు.

## ఇద్దరు వ్యక్తులు ఘర్షణపై కేసులు నమోదు

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని పి సూరంపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గొడవపడి కొట్టుకున్నారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 15వ తేదీ గురువారం రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో గండేపల్లి మండలం పి సూరంపాలెం గ్రామానికి చెందిన కాపు మరియు ఎస్సీ కులస్తులు ఒకరిపై ఒకరు ఘర్షణపడి ఒకరినొకరు కొట్టుకున్నారు. ఇరు పార్టీల వారిపై కేసులు నమోదు చేసినట్లు, ఈ కేసును పెద్దాపురం డిఎస్పీ కే లతా కుమారి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# చదువును ఇష్టపడి, కష్టపడి చదవాలి

విశాలాంధ్ర - కాకినాడ : కరప మండలం కరప గ్రామంలో నక్క సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మార్నింగ్ శ్రీనివాసరావు అధ్యక్షతన పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీకి సెలెక్ట్ అయిన విద్యార్థులు బి చరిష్మా సాయి మహాలక్ష్మి, ఎం ఎస్‌డి చంద్రలేఖ, ఎస్ ప్రభంజనశ్రీ, సిహెచ్ శివ సత్యనారాయణ, బి అయ్యప్ప స్వామి, పి సంతోషిలను అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి;గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మెంబర్షిప్ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా జిల్లా గవర్నర్ అల్లె వనుం శ్రీ నివాసరావు, గౌరవ అతిథిగా కరప మం డల అధ్యక్షులు దేవు వెంకన్న పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లా డుతూ మనం ఏ పని చేసినా దానిని ఇష్టపడి కష్టపడి చేసినప్పుడే పూర్తి ఫలి తం ఉంటుందని విద్యార్థులు చదువును కష్టంగా భావించకుండా ఇష్టపడి చదివినప్పుడే మనకు చదువుతోపాటు విజ్ఞానం కూడా వస్తుందని పాఠాలను బోధిం చేటప్పుడు శ్రద్ధగా విని ప్రతి విషయాన్ని మనం అవగాహన చేసుకు న్నప్పుడే విద్యతోపాటు మనకు విజ్ఞానం కూడా ఏర్పడుతుందని , ప్రతి ఒక్కరూ తెలుగు భాషను క్షుణ్ణంగా నేర్చుకొని మిగిలిన భాషల మీద దృష్టి పెట్టాలని తెలిపారు. మన తల్లిదండ్రులను గురువులను గౌరవించడం అలవాటు చేసుకోవాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటేశ్వర రావు ఎంతో విలువైన సందేశాన్ని ఇచ్చారని విద్యార్థులంతా బోధన సమయంలో ఇతర విషయాల మీద దృష్టి పెట్టకుండా అధ్యాపకులు చెప్పింది వింటే ప్రతి విషయం మనకు తెలుస్తుందని, ఈ ట్రిబుల్ ఐటీకి అర్హత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ట్రిబుల్ ఐటికి అర్హత సాధించిన విద్యార్థులను ముఖ్య అతిథి, అతిథులు మీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుల కె సుబ్రహ్మణ్యం, రమేష్, జనసేన నాయకులు యాళ్ల వీరవెంకట సత్యనారాయణ, ఎస్ భవాని శంకర్, భగవాన్, తెలుగుదేశం నాయకులు గొర్ల వెంకటరమణ, మాజీ విద్యాకమిటి చైర్మన్ కొనపురెడ్డి వీర్రాజు, మాజీ ఎంపీటీసీ కొండా వినాయక్, పెంకె గోవిందు, స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు అల్లె పెంకె గోవిందరాజు, కార్యదర్శి అల్లె మద్దా వికాష్, అలయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ ఎం దుర్గా సుభద్ర, అల్లె ఎం గణేష్, అల్లె వనుం ఉపేంద్రనాథ్, అల్లె ఎన్ శ్రీనివాస్ స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుకెలో అంతర్గత బదిలీలు

**విశాలాంధ్ర - కాకినాడ :** జెఎన్‌టియుకె యూని వర్శిటీలో పరిపాలనా సంస్క రణల్లో భాగంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ ఆదేశాల మేరకు పలువురు అధికారులను అంతర్గత బదిలీలు చేస్తూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాధ్ శనివారం ఉత్తుర్వులు జారీ చేశారు. యుసిఇకె ఈఈఈ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ సిహెచ్ సాయిబాబును జెఎన్‌టియుకె అనుబంధ కళాశాలల్లోని తల్లిదండ్రులు లేని విద్యార్థులను దత్తత తీసుకుని వారి బాగోగులను చూసేందుకునూతనంగా ఏర్పాటు చేసిన కల్చర్ & ఆర్పన్ అవుట్‌రీచ్ డైరెక్టరేట్‌కు ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గాను, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్)గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ యువి రత్నకుమారిని ఎంపవర్ మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గాను, యుసిఇకె ఈఈఈ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ ఎం నాగేశ్వరరావును యూని వర్శిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (యుజి)గా నియమించారు. జెఎన్‌టియుకె ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించిన ప్రొ ఎం స్వరూపారాణిని యుసిఇకె ఇన్‌ఛార్జి వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్), యుసిఇకె మ్యాథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ జివిఎస్‌ఆర్ దీక్షితులను యుసిఇకె ఇన్‌ఛార్జి వైస్ ప్రిన్సిపాల్ (అకడ మిక్స్) నియమించారు. యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈఈఈ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ కె వెంక టరెడ్డిని ఈఈఈ విభాగాధిపతిగాను, ఇప్పటివరకు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ (యుజి)గా విధులు నిర్వర్తించిన ప్రొ ఎన్ రామకృష్ణయ్యను యుసిఇకె సిఎస్ఈ విభాగాధిపతిగాను, ఐఎస్‌టిలోని స్కూల్ ఆఫ్ ఎవియానిక్స్ విభాగా ధిపతిగా విధులు నిర్వర్తించిన ప్రొ ఎం శైలజను యుసిఇకె ఈసిఈ విభాగం ప్రొఫెసర్‌గాను, ఐఎస్‌టిలోని స్కూల్ ఆఫ్ నానో టెక్నాలజీ విభాగాధిపతిగా విధులు నిర్వర్తించిన ఎం కుమారస్వామిని యుసిఇకె మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్‌గాను, యుసిఇకె సిఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న డా ఎన్ఎస్ఎస్ఎస్ఎన్ ఉషాదేవిని యూనివర్శిటీ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఏసిఈ)గా నియమించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి డైరెక్టర్లను, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (యుజి), యుసిఇకె ఇన్‌ఛార్జి వైస్ ప్రిన్సిపాల్స్‌ను, ఏసిఈ, విభాగాధిపతులను రెక్టార్ ప్రొ కెవి రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాధ్, ఓఎస్‌డి ప్రొ కోటేశ్వర రావు, యూనివర్శిటీ అధికారులు, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది అభినందించారు.

## మహిళా వైద్యులకు రక్షణ కల్పించాలి

**విశాలాంధ్ర - ఏలేశ్వరం :** మహిళా వైద్యులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సూపర్డెంట్ జి శైలజ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ కలకత్తాలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రి నుండి బాలాజీ చౌక్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి మహిళా ఉద్యోగులపై జరుగుతున్న దాడులను పునరావృతం కాకుండా తక్షణమే చర్య లు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యు లు మైమున, సౌమ్య, రమేష్, హారిక, ఇతిహాస్, శ్రీలక్ష్మి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి దశ ఎంతో కీలకం

- యువ వైద్యుల భవిష్యత్తుకు స్మార్ట్ ల్యాబ్ దోహదం
- ఘనంగా జిఎస్ఎల్ 38వ వార్షికోత్సవ వేడుకలు
- సినీ దర్శకులు సందీప్ రెడ్డి వంగా

**విశాలాంధ్ర - రాజానగరం :** ప్రతి ఒక్కరిలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, వైద్య రంగంలో జిఎస్ఎల్ అందిస్తున్న వైద్య సేవలు, స్మార్ట్ ల్యాబ్ సేవలు బావి వైద్యులు ఉన్నత భవిష్యత్తుకు దోహద పడేలా ఉందని ప్రముఖ సినీ దర్శకులు సందీప్ రెడ్డి వంగా అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని జిఎస్ఎల్ వైద్య కళాశాల ,ఆసుపత్రి 38వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకి ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ తాను వైద్య రంగంలో ఒక భాగమైన ఫిజియోతరఫీ కోర్సు పూర్తి చేశానని, ఇప్పటి వరకు తాను చదివిన కళాశాల మాత్రమే గొప్పదనే భావనలో ఉన్నానని,అయితే నేడు జిఎస్ఎల్‌కి వచ్చిన తర్వాత ఆ భావనను మార్చుకున్నానని చెప్పారు.సభ ప్రాంగణాన్ని,విద్యార్థులు కేరింతలు చూసాక,తమ కళాశాల రోజులు గుర్తు వచ్చాయన్నారు.విద్యార్థులకు ప్రేరణ(మోటివేషన్) కలిగేలా తాను ఇప్పటివరకు మూడు సినిమాలు చేశానని,కానీ జిఎస్ఎల్ అధినేత గన్ని భాస్కరరావు తమ విద్యార్థులకు అసలైన ప్రేరణ కల్పిస్తున్నారని చెప్పారు. తాను ఇక్కడికి రావడం ఆనందంగా ఉందని తెలిపారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ తన అబివృద్ధికి ప్రధాన కారణం గన్ని భాస్కరరావు అని చెప్పారు.1999 నుండి జరిగిన ఉదాహరణలు వివరించారు.జిఎస్ఎల్ సంస్థలు గత 38 ఏళ్లుగా ఎన్నో అద్భుతాలు సృష్టించయని, గన్ని భాస్కరరావు ఒక శిల్పిగా తననుతాను మలచుకుంటూ సుమారు పదివేల కుటుంబాలకు ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు.అలాగే భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత రెట్టింపు కావాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థలు అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసైతే విద్యార్థి జీవితం ఎలా నాశనం అవుతుంది అనే ఘట్టన్ని అర్జున్ రెడ్డి చిత్రంలో,అలానే కుటుంబ బాంధవ్యాలు ఎలా ఉండాలని అంశంపై ఎనిమల్ చిత్రంలో అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత డైరెక్టర్ సందీప్ రెడ్డికి దక్కుతుంద న్నారు.సందీప్ రెడ్డి దర్శకుడుగా తీసిన రెండు చిత్రాల్లో కథకు మెడికల్ నాలెడ్జ్‌ని చక్కగా జోడించారని కొనియాడారు. జిఎస్ఎల్ సంస్థల విశే షాల్ని, ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ,డైరెక్టర్ సం దీప్ రెడ్డి జీవిత కథలను వీడియోల ద్వారా వివరిం చారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకు న్నాయి. ఆర్జికర్ వైద్య కళాశాలలో వైద్యురాలు పై జరిగిన అత్యాచారానికి మౌనం పాటించారు. అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాను జిఎస్ఎల్ అధినేత గన్ని భాస్కరరావు దుశ్యాలువ కప్పి, గోవింద రాజులు విగ్రహాన్ని, వారి వారి ఛాయా చిత్రాలును జ్ఞాపికలుగా అందజేశారు. కళాశాలలోని స్మార్ట్ ల్యాబ్, వివిధ శాఖ కార్యాలయాలు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.గురునాథ్, వివిధ శాఖల అధిపతులు, వైద్యులు,కాకినాడ ప్రముఖ ఆయిల్ వ్యాపారి మధు, పాల్గొన్నారు.

## వైసీపీ నేతల ప్రోద్బలంతో నరేగ నిధులు దుర్వినియోగం : ఎమ్మెల్యే నలమిల్లి

**విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి :** వైయస్సార్ పార్టీ నాయకుల ప్రోద్బలంతో నరేగ (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం)నిధులు గతంలో పూర్తిగా దుర్వినియోగం అయ్యాయని సోషల్ ఆడిట్లో ఆ అవినీతి లీలలు బయట పడ్డాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం రంగంపేట ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేగ నిధులు దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని అది సద్వినియోగం కావాలి ప్రజల ప్రయోజనం కోసం ఉపయోగించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో వైసిపి నేతల ప్రోద్బలంతో ప్రభుత్వ ప్రైవేటు, ఉద్యోగుల పేరుల మీద కూడా మత్తర్లు వేసి యథేచ్ఛగా దారుణానికి పాల్పడ్డారని ఎమ్మెల్యే విమర్శించారు. అవినీతికి పాల్పడిన అందరిపై చర్యలు తీసుకోన్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం పారదర్శకంగా ప్రజలకు చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ జి ఈఎస్ అధికారులు, ఎన్డీఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీకి పబ్బినీడి ఘన సన్మానం

**విశాలాంధ్ర - కాకినాడ :** కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్‌ను ఆంధ్రప్రదేశ్ తెలంగాణఐక్య కాపునాడు వ్యవస్థాపక కన్వీనర్ పబ్బినీడి వెంకటేశ్వరరావు కాకినాడలో ఎంపీ కార్యాల యంలో ఘనంగా సన్మానించి, మేమెంటో అందజేశారు. ఈ సందర్భంగా పబ్బినీడి వెంకటేశ్వర మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్, శాసనసభ ఎన్నికలలో గెలుపొందిన కాపు కులస్తులందరినీ కలిసి సన్మానిస్తున్నట్లు ఆయన తెలియ జేశారు. కాపుకులస్తులు అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధించాలని, కాపులు రాజ్యాధికార దిశగా పయనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘాల కోఆర్డినేటర్ కాపురత్న కెవిఆర్ నాయుడు, తిరుమలశెట్టి మురళి శ్రీనివాస్, పవన్, సాయి పాల్గొన్నారు.

**ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయింది**

తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామానికి చెందిన **గుమ్మాపు అంభేద్కర్ తండ్రి ఆంజనేయులు** ఒరిజినల్ పాస్ పోర్ట్ నంబర్ **S15822665** తేదీ **02-08-2024**వ తేదీ తీపర్రు గ్రామం నుండి జిరాక్స్ నిమిత్తం పెరవలి గ్రామానికి ఆటోలో వెళుతుండగా మధ్యలో ఎక్కడో పడి పోవడం జరిగింది. దొరికిన వారు ఈ అడ్రస్‌కు సమాచారం అందించాలని కోరుతున్నాను.

**గుమ్మాపు అంభేద్కర్, తండ్రి ఆంజనేయులు**
**తీపర్రు గ్రామం అంభేద్కర్ వీధి, డోర్ నంబర్ 2-12, పెరవలి మండలం**
**తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్**

# సిరిపురంలో పొలంబడి శిక్షణ కార్యక్రమం

**విశాలాంధ్ర - ఏలేశ్వరం :** మండలంలోని సిరిపురం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని బి జ్యోతి ఆధ్వర్యంలో 4వ వారం పొలంబడి శిక్షణ(జిఏపి) కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని జ్యోతి మాట్లాడుతూ సమగ్ర పంట యజమాన్యంలో భాగంగా సమగ్ర ఎరువుల యజమాన్యం, భాగస్వామ్య కార్యచరణ ప్రణాళిక గూర్చి చాటల రూపంలో రైతులకు వివరించడం జరిగిందని, దీనిలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ బి నాగేశ్వరరావు సహకారంతో అజోల్ల పెంపకమునకు కావలసిన కుండీ నిర్మాణము చేయించి దాని వినియోగం వలన లాభాలను గురించి వివరించి పొలంబడి ప్లాట్ నందు అజోళ్లను వేయడం జరిగిందని, తదుపరి భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళిక నందు రైతులను క్షేత్రస్థాయిలో భాగస్వామ్యులను చేసి ఒక ఎకరం పొలం నందు ఒక చదరపు కిలోమీటరు ఉన్న ఆకుల కత్తిరింపు 25శాతము, పిలక తొలగింపు 10 శాతము చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మరొక చదరపు కిలోమీటర్లు కంట్రోల్ ప్లాట్ నందు ఎటువంటి ఆకులు గానీ, పిలకలు గానీ తొలగించకుండా తర్వాత వారం వచ్చి చూస్తే తొలగించిన స్థలంలో కంట్రోల్ ప్లాట్‌లోని మొక్కలను సమాన ఎత్తు, సమాన పిలకలు కలిగే ఉండటం గూర్చి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. తదుపరి ద్రవ జీవామృతం తయారీ విధానం, వాడకం గురించి డెమో రూపంలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

**కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్**
డోర్.నెం.-1-144/1, అంబాజీపేట

**మహాజన సభ నోటీసు**

కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ **మహాజన సభ** డి. **27-09-2024 శుక్రవారం మధ్యాహ్నం 2.00 గంటలకు** అంబాజీపేట మన కార్యాలయం డోర్.నెం. 1-144/1, (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం పైన) నందు నిర్వహించుటకు నిర్ణయం జరిగినది. కావున మన కంపెనీ డైరెక్టర్లు, షేర్ హోల్డర్స్ మహాజన సభకు విచ్చేయవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాము.

స్థలము : అంబాజీపేట
తేది : 01-07-2024
గణపతి వీరరాఘవులు, చైర్మన్

# పేదల కోసం సీపీఐ పోరాటం

## ఏలూరు జిల్లా సీపీఐ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం: పేదల కోసం ఎల్లప్పుడూ సీపీఐ పోరాడుతుందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం తాడు వాయి గ్రామ సీపీఐ శాఖ సమావేశం కాసాని ధనలక్ష్మీ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల సాధనకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ పీడిత తాడిత పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ అని అన్నారు. దోపిడి ఉన్నంతకాలం ప్రజల మధ్య అసమానతలు ఉన్నంతకాలం ఎర్రజెండా ప్రజలకు అండగా ఉంటుందన్నారు. తాడువాయి ప్రాంతంలో భూదాన భూములు అన్యాక్రాంతం అవుతున్నా యని, వాటిపై విచారణ జరిపి వాస్తవ లబ్ధిదా రులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చల్లవారిగూడెం ఆర్ అండ్ ఆర్ కాల నీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయ న డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచె వసంత రావు, కంకిపాటి రామారావు, రాయల నాగేశ్వ రావు, మునియ్య, తదితరులు పాల్గొన్నారు.

**అత్యాచారంచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి :**

కలకత్తా నగరంలో విధులు నిర్వహి స్తున్న డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠి నంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. తాడు వాయి సిపిఐ శాఖా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శు క్రవారం కలకత్తా నగరంలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై కొందరు దుండగులు చేసిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆవేద న చెందారు. మహిళలపై జరుగుతున్న దాడులు శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని ఆయన కోరారు.

# 20 టన్నుల సామర్థ్యం మించితే వాహనాలకు అనుమతిలేదు

- **వీఆర్ఓ అందించే రశీదుతో పాటు,**
- **ఆర్డీఓ అనుమతి లేఖకూడా ఉండాలి**
- **జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు స్టాక్ పాయింట్ల వద్దకు 20 టన్నులకు మించి సామర్థ్యం కలిగిన వాహనాలను అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో శని వారం జిల్లా ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఒక్క టన్ను ఇసుక కూడా అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసు కోవాలన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఒక వ్యక్తికి (ఆధార్ కార్డు) 20 టన్నులకు మించి మంజూరు చేయరని, ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద కు 20 టన్నుల సామర్థ్యానికి మించిన వాహనాలను అనుమతించకుండా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు జిల్లా ఇసుక కమిటీలో తీర్మానం చేసినట్టు తెలిపారు. జిల్లాలోని కుక్కునూరు మండలంలోని ఇబ్రహీం పేట, వింజరం, ఉంగుటూరు మండలంలోని చేబ్రోలులో స్టాక్ పాయి ట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్టాక్ పాయింట్ల వద్ద ఉదయం 6 గం టల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక లోడింగ్ జరు గుతుందని, ఆ సమయం తరువాత ఇసుక అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించేందుకు పోలీసు, రెవిన్యూ సిబ్బందిని ఉండేలా చూడాలని, సిసి కెమెరాలు సక్రమంగా పనిచేసేలా 24 గంటలూ రికార్డింగ్ ఉండేలా చూ డాలన్నారు. ఇసుక లోడింగ్ సమయంలో స్టాక్ పాయింట్ లోని సంబం ధిత వీఆర్ఓ అందించే రశీదుతో పాటు, ఆర్డీఓ అనుమతి లేఖను కూడా జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవా ణా నియంత్రించేందుకు గనుల శాఖకు సంబంధించిన సిబ్బంది ఒకరు ప్రతీ రోజూ స్టాక్ పాయింట్లను పరిశీలించి, ఇసుక పంపిణీ, నిల్వలను పరిశీలించి, రికార్డులలో ఉన్న ఇసుక నిల్వ, స్టాక్ పాయింట్ లో ఉన్న ఇసు క నిల్వ ఒకేలా ఉన్నదీ ,లేనిదీ పరిశీలించి, వాటిపై కమిటీకి ప్రతీ వారం నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ నుండి వినియోగదారుని ఇంటి వద్దకు చేరవేసేందుకు రవాణా చార్జీలను వెంటనే ఖరారు చేయాలని కలెక్టర్ రవాణా శాఖాధికారులను ఆదేశించారు. సామాన్యునికి ఉచితంగా ఇసుక అందించాలన్న ప్రభు త్వం సదాశయానికి ఆటంకం కలగకుండా అధికారులు చర్య లు తీసుకోవాల న్నారు. గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి. రవికుమార్, ఉప రవాణా కమి షనర్ ఎస్. శాంతకుమారి,గోదావరి హెడ్ వర్క్స్ డివిజన్ ఇరిగేషన్ రివర్ కన్సర్వేటర్ ఆర్. కాశీ విశ్వేశ్వరరావు, కాలుష్య నియంత్ర మండలి రీజినల్ అధికారి రెజినా బేగం, ఆర్ టి ఓ శ్రీహరి, అధికారులు పాల్గొన్నారు.

# సమీకృత కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేపట్టాలి..

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : సీసీఆర్సి కార్డులు , సమీకృత ధృవ పత్రాలు జారీ , పి.జీ.ఆర్.ఎస్., అర్జీలు పరిష్కారం, ఎస్.ఎస్.ఆర్ - 2025 ఓటరు జాబితా పనులు చేపట్టడంలో, సాగులో లేని భూముల క్షేత్ర స్థాయిలో సర్వే పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం ఉదయం కలెక్టరేట్ వీడియో సమావేశ మం దిరం నుంచి సమీకృత కుల ధ్రువపత్రాలు , సిసిఆర్సి కార్డులు , పి.జీ. ఆర్.ఎస్., అర్జీలు పరిష్కారం , ఎస్.ఎస్.ఆర్ - 2025 ఓటరు జాబితా పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న అర్జీలను అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సోమవారం నాటికి నూరు శాతం పరిష్కారం చేయాలని ఆదేశించారు. 187 పెండింగ్ అర్జీలలో రెవెన్యు 158, ఇతర శాఖలు 29 ఉన్నాయన్నారు. కడియం మండలంలో 67, ఆర్డీవో రాజమండ్రి 37, బిక్కవోలు 16, కోరుకొండ 12 ఉన్నాయన్నారు. మండల స్థాయిలో ప్రతి నెల నాలుగో శనివారం " పౌర హక్కుల సేవా రోజు " నిర్వహించాలని కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. ఆమేరకు మండల స్థాయిలో ఆయా కమిటీ సభ్యులను, పోలీసు అధికారులను , ఇతర సమన్వయ అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులను కలుపుకుని వెళ్ళేలా ముందస్తు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రానున్న నెలలో ఎస్.సి., ఎస్టీ కమిషన్ కమిటి జిల్లా పర్యటన నేపథ్యంలో విజిలెన్స్ కమిటి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పీ వో ఏ యాక్ట్ అమలు చేసే విధానం మార్గదర్శకాలు ఖచ్చితం గా పాటించాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 కి అనుగుణంగా ఆగస్టు 28 నుంచి బిఎల్వోలు ఇంటింటి సర్వే చేపట్టి ఓటర్ జాబితాను సవరణ చేయాల్సి ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల వారీగా బిఎల్వోలను నిర్ధారించుకుని, శిక్షణా కార్యక్రమాలను నిర్వహిం చాలన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి వాటినీ మెడికల్ లీవు, బదలీలు, గుర్తించి నియోజక వర్గ ఎలెక్టోరల్ అధికారి నియామకాలు చేపట్టాలని ఆదే శించారు. ఫోటో గుర్తింపు లేనివి, ఒకే డోర్ నెంబర్ లో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నవి, పేరు మార్పు అయిన పోలింగ్ కేంద్రాల, ఓటర్ల సంఖ్య ఆధారంగా హేతుబద్ధత కలిగి ఉండేలా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. బి ఎల్ వో లు నియామకంలో దివ్యాంగులని నియమించ రాదన్నారు. ఓటరు జాబితా లో హేతుబద్ధత కలిగి ఉండాలని, నిరాకరణ కు చెందిన వాటి రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. సి సి ఆర్ సి నమోదు పూర్తి చెయ్యాలని, జిల్లాలో ఇప్పటి వరకు 1,04,622 రైతుల వివరాలు నమోదు చేయగా, రాజమండ్రి, రాజమహేంద్రవరం 546 , కోరుకొండ 472 , బిక్కవోలు 427 మంది రైతుల వివరాలు పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, పెండింగ్ కు కారణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో సాగు భూములలో సాగు కింద రాని 15 వేల హెక్టార్ల విస్తీర్ణం ఉందని, వాటిని గ్రామాల సర్వే నెంబర్ వారీగా గుర్తించి వాటి సమగ్ర వివరాలు అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## రాజోలు సీఐగా నరేష్ కుమార్

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు సిఐగా టివి నరేష్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీక రించారు. ఇప్పటివరకు ఇక్కడ సిఐగా పని చేసిన ఆర్ గోవింద రాజు బదిలీ కావడంతో ఆయన స్థానంలో అమలాపురం ఇంటెలిజెన్స్ సిఐగా విధులు నిర్వహిస్తున్న నరేష్ కుమార్ రాజోలు సిఐగా వచ్చారు. ఈ సందర్భంగా రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి ఎస్ఐ రాజేష్ కుమార్, సురేష్, రాము, పోలీస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలసి శు భాకాంక్షలు తెలిపారు.

## పశ్చిమ బెంగాల్ ఘటనపై నిరసనలు వెల్లువ

విశాలాంధ్ర - ఆలమూరు : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ఆర్జీకర్ ఆస్పత్రిలో రాత్రి వేళల్లో విధులు నిర్వహిస్తున్న మహిళ వైద్యురాలిని అత్యంత కిరాతకంగా లైంగిక దాడి జరిపి హత్య చేసిన సంఘటనపై మండలంలోని ఆలమూరు ప్రభుత్వ ఆస్పత్రితో పాటు పెదపళ్ల, చొప్పెల్ల పీహెచ్సీ వైద్య, ఆరోగ్య సిబ్బంది తమ నిరసనలు తెలియజేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) పిలుపు మేరకు ప్రధాన వైద్యాధికారులు వి గోపీరామ్, పి భవానీశంకర్, డి సువర్చలాదేవి ఆధ్వర్యంలో శనివారం హత్య సంఘటనకు వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బారీ ర్యాలీలు నిర్వహించి తమ నిరసనలను తెలియజేశారు. అలాగే సంఘటన జరిగిన ఆస్పత్రిలో గుర్తు తెలియని దుండగులు దౌర్జన్యం చేసి ఆధారాలు లేకుండా చేయడంపై ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నిందితులు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు.

## వైద్యులకు భద్రత కల్పించండి

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రభుత్వాసుపత్రులు పనిచేస్తున్న వైద్యులకు భద్రత కల్పించాలని కోరారు. శనివారం పిఠాపురం ప్రభుత్వాసుపత్రి వద్ద వైద్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థిపై జరిగిన హత్యను అందరు ఖండించాలన్నారు. రాత్రులు ప్రాణాలు పణంగా పెట్టి వైద్యం అందిస్తుంటే తమపై కక్ష సాధింపు సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆసుపత్రుల్లో తమకు భద్రత కల్పించాలని కోరారు. వైద్యులపై దాడి అమానుష చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సునీత, రవికుమార్, చందన, కీర్తి ప్రియ, జయ రాం,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామంలోని 216(ఏ) నెంబర్ గల జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయా లపాలయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రెండు వేరు వేరు ద్విచక్ర వాహ నాలపై ఆకుల వెంకన్న(45), అడబాల సత్యనారా యణ(57), చిక్కిరెడ్డి రాజు(32) అనే ముగ్గురు వ్యక్తులు తమ వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి చేరుకునే తరుణంలో కొండలమ్మ గుడి జంక్షన్ వద్దకు వచ్చే సరికి రోడ్డు డివైడర్ దాటే క్రమం లో అదే సమయంలో జొన్నాడ నుండి రాజ మహేంద్రవరం వైపుగా వెళ్లే ఏపీ 07 టీటి 5692 నెంబరు గల 407 వాహనము అదుపుతప్పి రెండు ద్విచక్ర వాహనా లపై ప్రయాణిస్తున్న వ్యక్తులను బలంగా ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రు లను హైవే పోలీస్, పెట్రోలింగ్ సిబ్బంది కలిసి అంబులెన్స్ పై రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించి, ట్రాఫిక్‌ను నియంత్రించారు. మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినప్పటికీ చిక్కిరెడ్డి రాజు పరిస్థితి నిలకడగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలియజేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

# సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

## జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

**విశాలాంధ్ర-పాలకొల్లు:** జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సంబంధించి ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శనివారం పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సొసైటీ సొసైటీలో అకౌంట్స్, ఆడిట్ అభ్యంతరాలు తదితర విషయాలపై సమీక్షించి, జరుగుతున్న కంప్యూటరైజేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరుగుతోందని, జిల్లాలో ఉన్న 122 సంఘాలు ప్యాక్ కంప్యూటరైజేషన్ ప్రక్రియను గడువులోగా వేగంగా చేపట్టాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో రికార్డులు మాన్యువల్ గా ఉండగా, సంఘాల్లో మెంబర్షిప్, లోన్, తదితర అన్ని రికార్డులను కంప్యూటరైజేషన్ పూర్తి చేయడం చేయాలన్నారు. జిల్లాలోని పరపతి సంఘాలకు డిసిసిబి ఫైనాన్స్ చేయడం జరుగుతోంది. నాలుగు స్థాయిల్లో కంప్యూటరైజేషన్ చేపట్టాల్సి ఉండగా, సంఘాల్లో ప్రస్తుతం డేటా క్యాప్చర్ టూల్ స్థాయిలో కంప్యూటరైజేషన్ జరుగుతోందని, కేటాయించిన గడువులోపు వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేసి పంపించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.నాగరాజు, డిసిసిబి జనరల్ మేనేజర్ మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ప్రతిపాదన

**విశాలాంధ్ర-భీమవరం టౌన్ :** గురు పూజోత్సవంను పురస్కరించుకొని ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను బహుకరించు నిమిత్తం ఉపాధ్యాయుల నామినేషన్ కొరకు శనివారం డివిజన్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జి నాగమణి మార్గనిర్దేశాలు, మరియు సూచనలను జారీ చేశారు, సెప్టెంబర్ 5 తారీఖున గురు పూజోత్సవంను పురస్కరించు కొని ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను బహు కరించు నిమిత్తం, జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయుల నామినేషన్ కొరకు ప్రతిపాదనలను ఈనెల 24వ తేదీ లోపల సంబంధిత మండల విద్యశాఖధికారులకు సమర్పించవలసినదిగా ఇందుకు సంబంధించి అర్హతలు మరియు సూచనలు జిల్లాలోని ఉన్న ప్రధానోపధ్యాయులకు సంబంధిత ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులకు సూచించారు.

## దాతలందిస్తున్న సహకారం అద్వితీయం

**ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు**

**విశాలాంధ్ర-భీమవరం:** పేదలకు పట్టెడన్నం పెట్టి కడుపు నింపిన అన్న క్యాంటీన్లు తిరిగి పునః ప్రారంభమయ్యాయని, అన్న క్యాంటీన్ లకు దాతలు అందిస్తున్న సహకారం అద్వితీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. పట్టణంలోని ఏఎస్ఆర్ నగర్ కు చెందిన చింతలపాటి విజయలక్ష్మి అన్న క్యాంటీన్‌కు రూ 10 వేలు ఆర్థిక సహకారం ఎమ్మెల్యే కు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మిని ఎమ్మెల్యే అభినందించి మాట్లా డుతూ మీరు అందించిన విరాళాన్ని నేరుగా డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. పేదలకు ఆహారం అందించడం ఎంతో మంచిదని,అన్న క్యాంటీన్ల నిర్వహణకు ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పై అత్యాచారం, హత్యను నిరసిస్తూ ర్యాలీ

**విశాలాంధ్ర - జీలుగుమిల్లి :** కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసి, హత్య చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రం జీలుగుమిల్లిలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ర్యాలీ మరియు మానవహారం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ట్రైనీ డాక్టర్ పై ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం హేయమైన చర్య అని విమర్శించారు. దేశవ్యాప్తంగా వైద్యులందరికీ ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండాఈ అత్యాచారానికి హత్యకు పాల్పడ్డ నిందితులందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలు కుటుంబానికి తగు న్యాయం చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ ర్యాలీలో మండలంలోని మూడు ప్రభుత్వ ఆసుపత్రిల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా. గాయత్రి, డా. హేమలత, డా.రాగ చందు, డా. దివ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిస్ ఒలింపిక్స్‌లో జ్యోతికశ్రీ అథ్లెటిక్స్ 4ఌ400 మీటర్స్ రిలేలో పాల్గొనడంపై హర్షం

**విశాలాంధ్ర-తణుకు:** ఇటీవల పారిస్ లో జరిగిన 2024 ఒలింపిక్స్ లో తణుకు కు చెందిన దండి శ్రీనివాసరావు కుమార్తె జ్యోతిక శ్రీ అథ్లెటిక్స్ 4ఌ400 మీటర్స్ రిలే లో పాల్గొనడం ఎంతో సంతోషకరం అని తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా శనివారం తణుకు క్యాంపు కార్యాలయంలో జ్యోతికశ్రీని సంత్కరించారు. అనంతరం ఆరిమిల్లి మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో విజయా లను సాధించి ఒలింపిక్స్ స్థాయికి వెళ్ళడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో విజయాలను సాధించిన జ్యోతికశ్రీ భవిష్యత్తులో మరింతగా రాణించాలని దానికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం కావాలన్న చేయడానికి సహకరిస్తామన్నారు. జ్యోతికశ్రీ ని స్ఫూర్తిగా తీసుకుని యువత రాణించాలని ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.

## కాపర్ వైరు చోరీపై కేసు నమోదు

**విశాలాంధ్ర-టి నరసాపురం :** విద్యుత్ ట్రాన్స్ పార్మలు పగులగొట్టి కాపర్ వైరు చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి దుర్గామహేశ్వరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతంపేట, మక్కినవారి గూడెం, బంధంచర్ల, అల్లంచర్లరాజుపాలెం గ్రామాల్లో ఆరుగురు రైతులకు సంబంధించిన వ్యవసాయ పొలాల్లో ఉన్న 6 విద్యుత్ ట్రాన్స్ పార్మలు గుర్తు తెలియని దొంగలు పగులగొట్టి వాటిలో కాపర్ వైరును చోరీ చేశారని బాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

**విశాలాంధ్ర - గణపవరం:** ప్రతి ఒక్కరు ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలం వాక పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన 104 క్యాంప్ నందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ గుడ్ ల్యాంప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మీకు తెలుసా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గణపవరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జే.విల్సన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది ఎలా వ్యాపించదు ఎయిడ్స్ వ్యాధి రాకుండాఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో గుడ్ లాంప్ ప్రాజెక్టు మేనేజర్ వెలగపల్లి టోని, మనిమాల,సాగర్ మరియు వారి సిబ్బంది, గ్రామ ఎఎన్ఎం. వరలక్ష్మీ గ్రామ సర్పంచ్ ఆదిముల శ్రీనివాస్ ఆశ వర్కర్స్ ఎం నల్లయ్య, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని ఎంపీపీ శ్రీలక్ష్మి సందర్శన

**విశాలాంధ్ర - ఉంగుటూరు :** ఉంగుటూరు మండలం కాగుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ శనివారం సందర్శించారు. డెంగీ, మలేరియా ప్రబలకుండా తీసుకున్న జాగ్రత్తల గురించి డాక్టర్ మానసను అడిగి తెలుసుకున్నారు. ఉంగుటూరు ఎంపీడీవో (అదనపు బాధ్యతలు) ఆంజనేయులు, కాగుపాడు సర్పంచ్ కడియాల సుధేష్ణ జానకిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## 56 ప్రభుత్వ పాఠశాలకు జనసేన ఆర్థిక సాయం

**విశాలాంధ్ర - గణపవరం:** గణపవరం మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రాధమిక ఉన్నత పాఠశాలకు కొత్తపల్లి గ్రామ జనసేన నాయకులు ఆర్థిక సహ కారంతో సుమారు 10 వేల రూపాయల విలువ గల గ్రానైట్ మెటల్ చిప్స్ ను వేయించడం జరిగింది దీనికి సంబందుంచిన చెక్కును ఆగష్టు15న స్వాతం త్ర్య దినోత్సవం సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దాల వెంకటే శ్వర్లు శనివారం అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థుల తో పాటు కొత్తపల్లి గ్రామ సర్పంచ్ మద్దాల రత్న కుమారి, మద్దాల మధు సుధనరావు, టీడీపీ నాయకులు కూనసాని నాగేశ్వరావు ఎస్ మ్ సి వైస్ చెర్మన్ ముద్దక గోవిందం రావు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమ చరిత్రను భావితరాలకు చాటిచెప్పాలి



**విశాలాంధ్ర-భీమవరం:** నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో ఎందరో బ్రిటిష్ వారి తుపాకీ తూటాలకు బలైపోయారని, అటువంటి వారిని స్వాతంత్ర ఉద్యమ చరిత్రను భావితరాల వారికి తెలియజెప్పాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక మరియు జిల్లా సర్వోదయ మండలి సంయుక్త ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద 78వ భారత స్వాతంత్ర దినోత్సవ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పక్షోత్సవాలుగా నిర్వహించడం అభినందనీయమ న్నారు. ఎస్టిఓ అల్లూరి రవివర్మ, మానవతా సేవా సంస్థ అధ్యక్షులు వర్మ, కార్యదర్శి వి రాంబాబు, అల్లు శ్రీనివా స్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గాతల జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ దోమల నివారణ

**విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు:** ఏలూరు స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా మలేరియా విభాగం వారితో 46వ డివిజన్ లోని పెన్షన్ లైన్, ఏటిగట్టు రోడ్డు, ఏఎస్ఆర్ స్టేడియం రోడ్డు, ఏ ఆర్ డి జి కే స్కూల్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలనకు స్ప్రేయింగ్, మురుగు కాలువ కల్వర్టు కింద ఫాగింగ్, ఖాళీ స్థలాల్లోఉన్న నిల్వనీటిలో ఆయిల్ బాల్స్ వేసినట్టు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాలతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు అబ్దుల్ ఖలీల్ (వాహెద్), మలేరియా ఇన్స్పెక్టర్ దత్తి వేణుగోపాల్ స్వామి, శానిటరి ఇన్స్పెక్టర్ ఏ. చంద్రశేఖర్, ఆరోగ్య కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## వైద్యురాలి హత్య ఉదంతంపై నిరసన ర్యాలీ

**విశాలాంధ్ర- ముదినేపల్లి :** కలకత్తాలో ప్రభుత్వ వైద్యురాలి పై సామూహిక అత్యాచారం హత్య గావించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ముదినేపల్లి పిహెచ్సి వైద్య సిబ్బంది నోటికి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ పురవీధుల్లో నిర్వహించారు. వైద్యరాలు శాంతిశ్రీ , శ్వేత మాట్లాడుతూ ఒక పథకం ప్రకారము దండగులు దుశ్చర్యకు పాల్పడ్డారని దీనిపై చర్యలు కంటి తుడుపుగానే ఉన్నాయని వాస్తవ దోషులను కాపాడ్డే ప్రయత్నాలు జరుగుతున్నాయేమో అని అనుమానాలు కలుగుతున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి: ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-భీమవరం:** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వ మని తోటివారికి సహాయం చేసే సేవగుణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు మోక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గల్ఫ్ జనసేన కమ్యూనిటీ గ్రూప్ సహకారంతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భీమవరం మెంటేవారి తోటకు చెందిన ఎస్కే సుబాని, ఎండి సుఫీనా దంపతుల బిడ్డకు వైద్య నిమిత్తం రూ 10 వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా శనివారం అందించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు మోక శ్రీనివాస్ మాట్లాడుతూ గల్ఫ్ జనసేన కమ్యూనిటీ గ్రూప్ ప్రతినెల రూ 50 వేలు సహకారం అందిస్తుందని, దీనిలో భాగంగా పసిబిడ్డ ఆరోగ్య వైద్య నిమిత్తం రూ 10 వేలు సహకారం అందిస్తున్నామన్నారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహకారం అందించారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల చంద్రశేఖర్, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, కొల్లాటి నరసింహస్వామి, కొప్పాడ హరిప్రసాద్, నాగిడి ఏడుకొండలు, బర్రె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాలల భారత్ బంద్ విజయవంతం చేయాలి

**విశాలాంధ్ర - కాత్రేనికోన :** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ ఈనెల 21న చేపట్టిన భారత బంద్‌ను విజయవంతం చేయాలని కాత్రేనికోన మండల మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు, స్థానిక గేటు సెంటర్ నందు శనివారం మాల మహానాడు నాయకులు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారులు, విద్యా సంస్థలు, చాంబర్ ఆఫ్ కామర్స్, మరియు ప్రజలంతా తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డిశ్యామ్ ప్రసాద్, గెల్లా రాజేంద్ర, అయితా బత్తుల శ్రీనుబాబు, ఇసుకపట్ల శ్రీనుబాబు, నందిక శ్రీను, పండుబాబు, వరసాల చిన్నారావు, జనిపల్లి శ్రీనివాస్, అయితా బత్తులబాబ్జి, మోత అంజి, పండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

### డిహెచ్‌పిఎస్ డిమాండ్

**విశాలాంధ్ర - గండేపల్లి :** కాకినాడ జిల్లా గండే పల్లి మండల పరిధిలో గ్రామమైన పి సూరం పాలెం గ్రామంలో ఆగస్టు 15 తేదీన దళిత యువకుడు రోడ్డు పక్కన నిలబడి ఉండగా కె సూరంపాలెం గ్రామానికి చెందిన కాపు కులస్తులు అతివేగంగా బైక్ మీద వెళుతుండగా దళిత యువ కుడికి కర్ర తగలడంతో చూసుకుని వెళ్ళొచ్చు కదా అనిసాధరణంగా చెప్పినా దళిత యువకుడ్ని ఓసి కాపు కులస్తులు నువ్వు మాకు చెప్పేది ఏంటని కర్రతో చితకబాదగా విషయం తెలుసుకుని దళిత యువకుడు కుటుంబ సభ్యులు జరిగిన ఘటన గురించి తెలుసు కుంటుండగా మళ్లీ కే సూరంపాలెం నుంచి కర్రలు, కత్తులతో సుమారుగా 200 మంది వచ్చి దళిత పేట మీద దాడి దిగి కొంతమంది యువకులను దొరికిన వాడిని దొరికినట్టుగా కొట్టి గాయాలు పాలు చేశారు. మనకి మనకి గొడవలు ఎందుకని సావధానంగా పరిష్కారానికి మాట్లాడిన ముమ్మిడివరపు అరుణ్ కుమార్ అనే దళిత యువకుడిని తలపై కర్రలతోబలంగా దాడి చేయగా అక్కడకు అక్కడే స్పృహ కోల్పోయి పడిపోయి నా ఆగకుండా దళితపేట పై పడి దాడి దాడి చేసిన ఘటన ఖండిస్తూ శనివారం దళిత హక్కుల పోరాట సమితి కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకా రామకృష్ణ బాధితుడు ముమ్మిడి వరపు అరుణ్ కుమార్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. జరిగిన సంఘటన వివరంగా తెలుసుకుని అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వాలు, మారుతున్న పాలకులు మారుతున్న దళితులపై దాడులు ఆగడం లేదని ఘటన జరిగిన ప్రాంతంలో పోలీసులున్నా పట్టించుకోకపోవడం చాలా అన్యాయమని దాడి జరిగి మూడు రోజులు కావస్తున్న స్థానిక ఎమ్మెల్యే కనీసం పలకరించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన నిందితులు ఎవరైతే ఉన్నారో వారిని తక్షణమే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షమున పోరాటం ఉద్రిక్త చేస్తామని ఆయన హెచ్చరించారు.

## భారత్ బంద్ విజయవంతం చేయాలి

**విశాలాంధ్ర - రాజోలు :** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బహుజన సంఘాల పిలుపు మేరకు ఆగస్ట్ 21వ తారీఖున దేశ వ్యాప్తంగా జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని మాల దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు బంద్‌కు సంబంధించిన కరపత్రాలను శనివారం శివకోటి గ్రామ సర్పంచ్ నక్కా రామారావు చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం శివకోటి గ్రామంలో ఉన్న 14 ఎస్సీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శివకోటి గ్రామ మాలల న్యాయ పోరాట సమితి కార్యవర్గ సమావేశాన్ని ఎంపిక చేసారు. అనంతరం సర్పంచ్ నక్కా రామారావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆగస్ట్ 21న జరిగే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల జేఏసీ జాయింట్ ట్రెజరర్ కలిగితి త్రీమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థిని మృతికి కారుకులను శిక్షించాలి

**విశాలాంధ్ర - సీతానగరం:** వైద్య విద్యార్థిని మృతికి కారుకులను శిక్షించాలని నిరశన తెలిపారు. మండలంలో సీతానగరం పి హెచ్ సి డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పలు రకాలుగా తమ నిరశన తెలిపారు. దీనిలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ చేశారు. అలాగే కొవ్వుతులు వెలిగించి బాధితురాలికి న్యాయం చేయా లని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ వైద్యులకు రక్షణ కల్పించే విధంగా కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. కొలకత్తా ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక వైద్య విద్యార్థినికి జరిగిన గోరమైన్ సంఘటన ఇంకోసారి పునరావృతం కాకుండా నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర - ఆలమూరు :** ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామానికి చెందిన ముచ్చారి వీర్రాజు అనే కూలీ రైతు శుక్రవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన విషయం విదితమే. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు శనివారం పరామర్శించారు. మృతుడి భార్యకు 7 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటుగా నిత్యవసర సరుకులను అందజేశారు.

## ట్రైనీ వైద్యురాలిపై ఘటనపై వైద్యుల ర్యాలీ

**విశాలాంధ్ర - ప్రత్తిపాడు :** కోల్‌కతాలోని ఆర్‌జీకర్ ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ సంఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియే షన్ ఆదేశాలు మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సిహెచ్సి, రాచపల్లి, శాంతి ఆశ్రమం, పెద్దిపాలెం పిహెచ్సి, మరియు పలు ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి ఉయ్ వాంట్ జస్టిస్ అంటూ ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన తెలియజేస్తూ మరియు మానహారంగా ఏర్పడి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు హాస్పిటల్ సూపరిడెంట్ సౌమ్య మైఖేల్ మాట్లాడుతూ డాక్టర్లను దేవుళ్ళుగా భావించే మనదేశంలో ఇలాంటి ఘటన జరగడం దారుణమన్నారు. మహిళా డాక్టర్‌పై జరిగిన అమానుష అత్యాచారం, హత్యపై సమగ్రంగా దర్యాప్తు జరిపి నేరస్తులందరినీ కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు జరగకుండా మహిళా వైద్యులు, ఉద్యోగుల రక్షణ కోసం ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని, ఆసుపత్రిల్లో, కాలేజీల్లో పనిచేసే వైద్యులకు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించేలా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాచపల్లి పిహెచ్సి వైద్యాధికారి ఆర్‌ఆర్ పవన్‌కుమార్, శాంతి ఆశ్రమం పిహెచ్సి వైద్యాధికారిలు మురళీ మోహన్ రెడ్డి, శివకృష్ణ, పెద్దిపాలెం పీహెచ్సి వైద్యాధికారిలు రత్నంబాబు, యశ్వంసి, సీనియర్ రిటైర్డ్ వైద్యాధికారి ఏవి రమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను వదులుకోవద్దు : సినీ దర్శకులు సందీప్ రెడ్డి వంగా

**విశాలాంధ్ర - రాజానగరం :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో వచ్చే ప్రతి అవకాశాలను యువత అందిపుచుకోవాలని పాన్ ఇండియా దర్శకులు సందీప్ రెడ్డి వంగా అన్నారు. మండలంలోని జిఎస్‌ఎల్ వైద్య కళాశాల 38వ వార్షికోత్సవం వేడుకలు శనివారం విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ యువతకి అందివచ్చే ఏ అవకాశాన్నీ ఎప్పుడూ వదులుకోవద్దనీ(నెవర్ గివ్ అప్) అని పిలుపునిచ్చారు. తాను ఇప్పటివరకు రూపుదించిన అర్జున్ రెడ్డి,కబీర్ సింగ్, ఎనిమల్ చిత్రాలు ప్రజాదరణ పొందాయనీ, వాటిలో అర్జున్ రెడ్డి,కబీర్ సింగ్ వంటి చిత్రాలు వైద్య రంగంతో ముడిపడి ఉంటాయ న్నారు. కాగా ప్రస్తుతం హీరో ప్రభాస్ కథానాయకుడిగా స్పిరిట్ చిత్రాన్ని తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు.అలాగే ఎనిమల్ -2 చిత్రం సైతం పట్టాలు ఎక్కనుందని చెప్పారు.పై రెండు చిత్రాలకు పూర్తయ్యే సరికి దాదాపు నాలుగేళ్ల సమయం పడుతుందని తెలిపారు.తాను ఫిజియథెరపీ చదవడం పట్ల వైద్య రంగంలో మెలుకువలు తెలుసని, వైద్య రంగం ఓ సున్నితమైన రంగమని భావన అందరిలో ఉందని అందుకే తమ చిత్రాలలో మెడికల్ నాలెడ్జ్ అనుసంధానం చేస్తానని చెప్పారు. తాను ఈ ప్రాంతానికి రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌ఎల్ చీఫ్ మెంటర్ డాక్టర్ గన్ని భాస్కరరావు పాల్గొన్నారు.

## దేశం గర్వించేలా వినూత్న పరిశోధనలు

### ఘనంగా ఏపీ నిట్ 6వ స్నాతకోత్సవం

**విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం:** దేశం గర్వించేలా వినూత్న పరిశోధనలు, ఆవిష్కర ణలు చేపట్టాలని ఇండియన్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ బోర్డ్ ఆఫ్ గవర్నెన్సు చైర్మన్, ఐఐటి అల్యూమిని కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి శర్మ విద్యార్థులకు సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏపీ నిట్) 6వ స్నాతకోత్సవాన్ని (2020-24 బ్యాచ్ విద్యార్థులకు) ప్రాంగణంలోని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి రవి శర్మ మాట్లాడుతూ ఎన్ఐటి ఆంధ్రప్రదేశ్ లో విద్యార్థులు సంపాదించిన జ్ఞానం, నైపుణ్యాలు వారు జీవితంలో ముందడుగు వేయడానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పుతున్న గురువుల పాత్ర ఎంతో అమూల్యమైనదని వారిని ఎల్లప్పుడూ గుర్తించుకోవాలన్నారు. నైతికత జ్ఞానం, స్నేహం, శాశ్వతమైన జ్ఞాపకాలకు పునాది ఈ విద్యాలయం అన్నారు. ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ బిఎస్ మూర్తి మాట్లాడుతూ పరిశోధన, అభివృద్ధికి పెద్దపీట వేసినప్పుడే విద్యార్థులైనా దేశాలైనా పురోగతిలో పయనిస్తాయని తెలిపారు. ప్రయోగశాల, పరిశోధన పరికరాల సేకరణ, మౌలిక సదుపాయాల నిమిత్తం కేంద్రం రూ.754 కోట్లు మంజూరు చేయనుందని చెప్పారు. ఇవి కాకుండా గతేడాది రూ.5 కోట్లతో 18 ప్రయోగశాలను ప్రారంభించామని తెలిపారు. ప్రస్తుతం ప్రాంగణ ఎంపికల విష యంలో గడ్డుకాలం నడుస్తున్నా తమ విద్యార్థులు 70 శాతం ప్లేస్ మెంట్ సాధించడం శుభపరిణామమని వివరించారు. ఈ కార్యక్ర మంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ లు డాక్టర్ జి ఆర్కే శాస్త్రి, డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ వీరేష్ కుమార్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, అసోసియేట్ డీన్ డాక్టర్ వి.సందీప్, సెనేట్ సభ్యులు, విభాగాధిపతులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగున పడుతున్న కలలను ప్రోత్సహించాలి :

### పాలెపు సూర్య ప్రకాష్

**విశాలాంధ్ర - యానాం :** యానాం శివాలయంలో చిన్నారులతో గజ్జెల పూజ ప్రతిభ చాటిన కళాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసి అనంతరం తెలుగువారి సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ప్రాచీన కాలం నాటి నృత్య కలలను, కళాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని కూచిపూడి నృత్య గురువర్యులు పాలేపు సూర్యప్రకాష్ అన్నారు. శనివారం ఉదయం యానాం శివాలయంలో కూచిపూడి, భరతనాట్యం విద్యను నేర్చుకునే చిన్నారులతో గజ్జెల పూజను శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. శివాలయంలో ఆలయ అర్చకులు మానేపల్లి శివయ్య బ్రహ్మత్వంలో పరమశివుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సూర్య ప్రకాష్ మాస్టర్ చిన్నారులతో కలిసి గజ్జెలు పూజను చేసి పూజించిన గజ్జెలను చిన్నారులకు కట్టారు. నృత్య ప్రదర్శన చేసి కలశాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగున పడుతున్న కూచిపూడి భరతనాట్యం ప్రాచీన కాలం నాటి కళ నృత్యంలను ప్రస్తుత తరాలకు నేర్పించేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. తాను మూడు ప్రాంతాలలో చిన్నారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాకినాడ, వెస్ట్ బెంగాల్, తోపాటు యానాం కురసాం పేట గ్రామాలలో నృత్య శిక్షణలను చిన్నారులకి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం నృత్య ప్రదర్శనలో ప్రతభ చాటిన కళాకారులకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు.